స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 114 :: హైదరాబాద్, గురువారము 4 - 5 - 1961 4 పేజీలు 7 నయాపైసలు

ముగింపు తేదీ సమీపిస్తోంది.
హెచ్. ఆర్. స్కీమ్ లేదా కె. సి. ఒరిస్సా లాటరీలలో రూ. 1,00,000 గెలుపొందండి.
టిక్కెట్టు 10 రూ. 1/- నేడే కొనండి. ముగింపు తేదీ వరకు వేచివుండకండి.

	ముగింపు తేది	డ్రాయింగు తేది
హెచ్. ఆర్. స్కీం	12-5-61	20-5-61
కె. సి. ఒరిస్సా	9-5-61	11-6-61

19 టికెట్లుగల పుస్తకం రూ. 12-0-0. 4 పుస్తకములు రూ 40/- పోస్టేజి 15 నయాపైసలు అదనం. గ్యారంటీగా నమ్మకంతో కొనండి
ఫ్యాన్సీ డ్రెసెస్: రాయల్ హోటల్ బిల్డింగ్ బాంబర్లి రైల్వే స్టేషన్ ఎదుట, హైదరాబాద్.

విదేశాలకు భారత రైలింజన్లు

న్యూఢిల్లీ, మే 3: భారతదేశం ఆవిరి రైలు ఇంజన్ల విదేశాలకు ఎగుమతి చేసే స్థితిలో ఉన్నదని ఇట్టి అవకాశాల పరిశీలనకు విదేశాలలోని మన రాయబారులు కోరబడినారని నేడు లోకసభలో రైల్వేల ఉపమంత్రి ఎస్.వి. రామస్వామి తెలిపారు.

మన రైలింజన్ల ధరలు ప్రపంచ మార్కెట్‌లలోని ధరలతో పోలిచూస్తే తక్కువేనని వీరు తెలిపారు. భారతదేశపు ఇరుగుపొరుగు దేశాలలో గూడా బ్రాడ్ గేజ్ రైల్వేలైన్లు ఉన్నాయని ఐతే వానికి డీసెల్ రైలింజన్ల అవసరమున్నదని సూచించారు.

103955

కేంద్రప్రభుత్వంచే 'కృష్ణా-గోదావరి కమీషన్' నియామకం

శ్రీ ఎ. సి., మంతెనల ప్రకటనలపై విచారం

సంస్థలో క్రమశిక్షణా రాహిత్యం సహింపబడదని పి. సి. సి. అధ్యక్షుని హెచ్చరిక

హైదరాబాద్, మే 3

బాధ్యతగల కాంగ్రెస్‌వాదులు కొందరు పరస్పరం ఘాటైన చేసుకొంటూ పత్రికలలో ప్రకటనల చేయడం తమకు చాలా బాధను కల్గించినదనీ, ప్రధాని శ్రీ నెహ్రూ లాంటివారు కాంగ్రెస్‌వాదులు పత్రికలద్వారాగాని సభలలోగాని పరస్పరం దూషించుకోరాదనీ యేవైనా విభేదాలుంటే సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని చేసిన సూచనను వీరు పాటించకపోవడం విచారకరమని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు నేడు పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు సహితం సంస్థలో క్రమ శిక్షణారాహిత్యం సహించబడదని, క్రమశిక్షణను ఉల్లంఘించినవారు చిన్నవారైనా పెద్దవారైనా తగు చర్య తీసుకొన బడగలదని స్పష్టంచేసి ఉన్నారని కాంగ్రెస్ అగ్రనాయకులు ఇట్టి అదేశాల ఇచ్చి ఉన్నప్పటికి శ్రీయుతులు ఎ. పి. సుబ్బారెడ్డి, మంతెన వెంకటరాజు గారలు పరస్పరం ఆరోపణలు చేసుకొనుట పత్రికలకు చేయడం తగినదికాదని పి. సి. సి. అధ్యక్షులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఏప్రిల్ రెండవవారంలో ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన తక్షణ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్ర కాంగ్రెస్ వివాదాలపై నెహ్రూ సలహాయే తుదిమాట అని ప్రకటించారని ఆ ప్రకటన తమకు చాలా సంతోషాన్ని కలుగచేసినదని అంతటితో వివాదం ముగిసినదని తాము భావించామని వీరు పేర్కొన్నారు. పర్యే జనరల్ ఎన్నికలకై తమ శక్తులన్ని కూడ గట్టుకోవాలని, కాంగ్రెస్ వాదులు విభేదాల మానివేయాలని తాము కాంక్షిస్తున్నామని శ్రీ రాజుగారు తెలుపుతున్నారు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, మంతెన వెంకటరాజుగారలు తిరిగి కొత్తగా వివాదాన్ని ఎందుకు లేవదీస్తున్నారో తమకు అవగాహన కావడంలేదని శ్రీ ఎ. సి. యొక్క తాజా ప్రకటన కాంగ్రెస్ హైకమాండ్ నాయకత్వాన్ని గూడా వివాదంలోకి ఈడుస్తున్నదని ఇది చాలా విచారకర విషయమని పి.సి.సి. అధ్యక్షులు తెలుపుతున్నారు.

కాంగ్రెస్ వాదులు ఎవరు గూడా తమ విభేదాల పత్రికలకు ఎక్కించరాదని లేక సభలందు బయటికి తేరాదని వాని పరిష్కారానికి సంస్థ ఉండనే ఉన్నదని క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ సహింపలేదని స్పష్టం చేశారు వీరు.

విద్యార్థుల బాధ్యత

సాంఘిక సంక్షేమ మంత్రి సందేశం

హైదరాబాద్, మే 3

రాజేంద్రనగర్‌లోని పశువైద్య శాస్త్ర పాఠశాల విద్యార్థుల సంఘం ప్రారంభోత్సవ సందర్భంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి మాసూమా బేగం దిగువనందేశాన్ని ఇచ్చారు.

"విద్యార్థుల సంఘం ప్రారంభోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని పశువైద్యశాస్త్ర పాఠశాల విద్యార్థులకు అభినందిస్తున్నాను.

ప్రజాస్వామ్యసంక్షేమరాజ్యంలో శాంతి, సైతిక, మానవీయమైన ఒనరు న్నతుని కృతియప్రణాళిక లక్ష్యం మూతము 20 మే నుండి ఆరంభము కాగలదని గ్రామాధికారుల సంఘ ప్రధాన కార్యదర్శి తెలుపుతున్నారు.

తమసమస్యపై ఆందోళన సాగిస్తున్న రాయలసీమ, సర్కారు జిల్లాల గ్రామోద్యోగులు సర్వెంట్లపట్ల పాలు భూతితెలుపుతూ వారికనీస కోర్కెలు వెంటనే ప్రభుత్వము తీర్చవలయునని కోరబడింది.

ఎంట్రెన్స్ పరీక్షల రద్దు

హైదరాబాదు, మే 3

రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ లోద్దుకే సివిల్, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో నిర్వహింపబడే ఎంట్రెన్స్ పరీక్షలను 1960 నవంబరు, డిసెంబరు నుంచి నిలిపివేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, మే 3

ప్రారంభం	33-40
ముగింపు	33-39

పోచంపాడు-శ్రీ శైలం ప్రాజెక్టులపై నిర్ణయం నవంబరుకు వాయిదా?

నదీజలాల వినియోగ సమస్యపై కేంద్ర ఉపమంత్రి వివరణ

ఈ నియామకం 1951 ఒప్పందంలో మార్పు క్రింద లెక్కకాదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 3

కృష్ణా గోదావరీ నదీజలాల వినియోగ సమస్యను పరిష్కరించేందుకై ఆ రెండు నదుల జలాల అంచనాను కృష్ణా పరీవాహ ప్రాంతానికి అధికంగా నీటి సప్లయిశాపించే అవకాశాలను పరిశీలించేందుకు "కృష్ణా-గోదావరీ కమిషన్"ను కేంద్ర ప్రభుత్వము నేడు ప్రకటించింది.

రాజ్యసభలో యీవేళ యీ కమిషన్‌లో నియమించిన వ్యక్తులను, కమిషన్ పరిశీలించే అంశాలనూ వివరిస్తూ కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం ఒక ప్రకటన చేశారు.

ఈ ఏడాది నవంబరులోగా నివేదిక సమర్పించాల్సిందిగా కృష్ణా గోదావరీ కమిషన్ ఆదేశించబడింది.

కృష్ణా గోదావరీ కమిషన్ అధ్యక్షుడుగా శ్రీ ఎస్.డి. గుంపాటి వ్యవహరిస్తారు. పాకిస్థాన్‌తో ఏర్పడిన సింధునది జలాల సమస్య సందర్భంగా చర్చలలో కూడ ప్రభుత్వం తరపున శ్రీ గుంపాటి ముఖ్యవక్తగా వ్యవహరించి ఉన్నారు. ఈ కమిషన్ లోని ఇతరసభ్యులు; డి. డి. కైనీ, కేంద్ర జల విద్యుత్కమీషన్ చైర్మెన్ డా॥ ఆర్. ఎన్. పాలీవాల్.

ఈవరకే మంజూరైన యీ రెండు నదులమీద నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు కొనసాగింపబడుతాయని హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం తెలిపారు.

ఈకృష్ణా గోదావరీ కమిషన్ కృష్ణాజలాల అంచనాను విజయవాడ వద్ద ప్రవహించేజలాలనుబట్టి గోదావరీ జలాల అంచనాను ధవళేశ్వరం వద్ద ప్రవహించేజలాలనుబట్టి తయారుచేస్తారు. ఎగువన యీనదీజలాల వినియోగావకాశాలు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులద్వారా యీ జలాల వినియోగావకాశాలు కూడా లెక్కకు తీసుకోండి యీకమిషన్ నివేదిక సమర్పిస్తుందని ఇరిగేషన్‌మంత్రి చెప్పడం చారు. గోదావరి నదిలో నీరు అధికంగా ఉండేదీలేనిది లెక్కచేసి అధిక జలాన్ని కృష్ణానదికి తరలించే అవకాశాన్ని గూర్చికూడా యీ కమిషన్ పరిశీలిస్తుందని శ్రీ ఇబ్రాహిం చెప్పారు.

కృష్ణా-గోదావరీ కమిషన్ నియామకం విషయాన్ని నేడు లోకసభలో ఇరిగేషన్‌శాఖ ఉపమంత్రి శ్రీ సైఫుద్దీన్ సోజ్ హాఫీ ప్రకటించారు. ఈ కమిషన్ నియామకం రాష్ట్రాల మధ్య పరస్పరాభిప్రాయ పూర్వకమైన అంగీకారముతోనే జరిగిందని శ్రీ హాఫీ సూచించారు.

మోరీ భారత దేశములోని వివిధ రాష్ట్రాలలో పర్యటించి తయారు చేసిన నివేదికను భారత ప్రభుత్వానికి అందచేశారు.

ఈ గార్డెన్సు విషయములో వివరాలను ఆయా ప్రాంతాల వారికి వివరించడానికి కేంద్రప్రభుత్వము నియోగించిన మరో ఇద్దరు ఇంజనీర్ నిపుణులుయీ నెల 8 వ తేదీ వచ్చి యీ నెల 7 వ తేదీ వరకు యిక్కడ మకాం చేస్తారు.

ఈ సభ్యులిద్దరు ఇంట నగరాలలోని పబ్లిప్రాంతాలను సందర్శించి వానిలో స్కీం ప్రకారము గార్డెన్ అభివృద్ధి చేయడానికి వలను పడగల స్థలాలను ఎన్నికచేసి అధికారులతోను, అనధికార్లతోను సంప్రదింపులు జరుపుతారు.

ఈ విషయములో నిపుణులతో సంప్రదింపులు జరుపుటకు రాష్ట్ర ప్రభుత్వము శ్రీ ఎల్. ఎస్. గుప్త అధ్యక్షతన ఒక సంఘాన్ని యిటీవల నియమించింది

సర్దార్ పటేల్ భవనం

నేడే డాక్టర్ బూర్గులచే శంకుస్థాపన

హైద్రాబాదు, మే 3

హైద్రాబాదు నగర కాంగ్రెస్ కమిటీచే సుల్తాన్‌బజారు కోఠివద్ద నిర్మింపబడే సర్దార్ పటేల్ భవనానికి మే 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణారావుగారు శంకుస్థాపన చేస్తారు. ఈ భవనం లక్ష రూపాయల వ్యయంతో నిర్మించ బడగలదు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, మే 3

ప్రారంభం	33-40
ముగింపు	33-39

తెలంగాణా గ్రామాధికారుల సత్యాగ్రహ నిర్ణయం

హైదరాబాదు, మే 3

తెలంగాణ గ్రామాధికారుల అత్యవసరసమావేశ మార్చి 11, 12 తేదీల్లో జరిగి సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా తెలంగాణ గ్రామాధికారుల భవిష్యత్తు నిర్ణయించి తెలుపుటకు ప్రభుత్వమును కోరుతూ తీర్మానించి, అట్టి తీర్మానం ప్రభుత్వమునకు పంపుతూ, యీ విషయముపై ఒక నిర్ణయము మార్చి మాసాంతమువరకు తెలుపగలందులకు కోరుట జరిగింది. కాని ప్రభుత్వము నుండి యేజవాబు రానందున ఏప్రిల్ 8, 9 తేదీల్లో కార్యవర్గ సమావేశము ఏర్పాటు చేయబడింది. తమ సమస్య తిరిగి ఒకసారి ప్రభుత్వము దృష్టికి తేబడినప్పటికి ఏప్రిల్ మాసాంతము వరకు ఏదైన నిర్ణయము ప్రభుత్వము నుండి ప్రత్యుత్తరముగా రానందున, తెలంగాణమునందు గ్రామాధికారులలో ఆందోళన పరిస్థితి ఏర్పడింది. 20 మే నుండి తెలంగాణ తొమ్మిది జిల్లాల గ్రామాధికారులు (అనగా కరణం, మాలి, కొత్వాలి, మచ్చారి, నీరుడి, జిల్లాకచారు మొదలగువారు) సత్యాగ్రహము చేయుటకు నిర్ణయించబడింది. యీ సత్యాగ్రహము ఏరూపములో జరుగునది సమయాన్నిబట్టి నిర్ణయింపబడుతుంది. సత్యాగ్రహము సాధనకోసం సమాయత్తపరుచుకుంటున్న సమయంలో, యువతరంవారిపై ముఖ్యంగా విద్యార్థులపై గురుతర బాధ్యత వున్నది.

"మన వ్యావసాయిక, గ్రామీణ ఆర్థికవ్యవస్థకు పశుసంపద వెన్నెముక కాబట్టి, పశుపోషణ, పశువైద్యం వంటి జాతీయాభివృద్ధి శాఖలతో సంబంధమున్న విద్యార్థులు, శిక్షణలపై అవాధ్యత మరీ అధికం అని చెప్పవచ్చు. ఈసంస్థ విద్యార్థులు, కాలక్రమేణా, పశుసంపదకు శిక్షితులైన రక్షకులుగా వెలుగొందుతారు.

"విద్యార్థులసంఘం తదనుగుణంగా ముందుకువచ్చి లక్ష్యాన్ని సాధించటంలో తమ సాయిశక్తులా కృషి చేస్తుందనే నా దృఢవిశ్వాసం."

నగరంలో జపాన్ పద్ధతి లాండ్‌స్కేప్ ఉద్యానాలు

జపాన్ నిపుణులచే స్థలాల పరిశీలన

హైదరాబాదు, మే 3

అంటనగరాలలోని కొన్ని ప్రాంతాలలో, జపానీస్ లాండ్ స్కేప్ గార్డెన్లు మాదిరిగా ఉద్యానవనాలను అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదన వున్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ సలహా ప్రకారం ఈ సందర్భములో భారత ప్రభుత్వం రూపొందించిన పథకాన్ని దేశములో వివిధ రాష్ట్రములు ఆయా ప్రాంతాలలో అమలు పరుచుటకు సంకల్పించినట్లు తోస్తున్నది. భారత ప్రధాని యీ మధ్య ఆదేశములో చేసిన పర్యటన సందర్భములో ఆయనకు అక్కడి ఉద్యానవనాల విషయములో కలిగిన కాలాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం దీనిని రూపొందించింది.

ప్రధాని నెహ్రూ కోరికపై జపాన్ ప్రధాని భారతదేశానికి పంపిన నిపుణులలో శ్రీ మోరీ ఒకరు. ఆయన గత సంవత్సరములో హైద్రాబాదులో మకాం చేశారు.

ఈ పథకము అమలు జరుపుటకు కొలనులు, సరస్సులు ఉన్న ప్రదేశాలు దానికి ప్రవేశించడానికి మెట్లు, చిన్న వంతెనలు, చిన్న చిన్న మొక్కలు, దుబ్బులు మొదలైనవి అవసరాలు. శ్రీ మోరీ హైదరాబాదులో యీ ఉద్యానాలకు ఎన్నికచేసిన స్థలాలలో పబ్లిక్ గార్డెన్సు సాలార్‌జంగ్ అతిథి గృహ సమీపములోని మీర్ ఆలం, రాజేంద్రనగర్ లోని కిచ్చాయ్ గార్డెన్సు, అడిక్ మెట్ లోని కిరెర్రి లేబొరేటరీ చేరివున్నవి.

ఈ ఉద్యాన వనము నిర్మించడానికి సుమారు రు 80 వేలు ఖర్చు అవుతుందని అంచనా వేయ బడుతున్నది. దేశములో జపానీస్ లాండ్ స్కేప్ గార్డెన్సు నిర్మింపజేయుటకు శ్రీ

ఓరిస్సా ఎన్నికలకు కమ్యూనిస్టుఅభ్యర్థులు

కటక్, మే 3

ఒరిస్సా శాసనసభకు జూన్‌లో జరుగనున్న ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ 36గురు అభ్యర్థులనిలుపుతున్నది.

ఉత్కళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి గురుచరణపట్నాయక్ త్వరలో మరికొందరుకమ్యూనిస్టుఅభ్యర్థుల పేర్లు విడుదలచేయబడగలవని తెలిపారు. నామినేషన్‌లకు మే 8 ఆఖరుతేది.

క్రిమినల్‌లా సవరణ బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 3

భారతదేశ ప్రాంతీయ సంఘటితత్వాన్ని ప్రశ్నించే వారిని శిక్షించేందుకు ఉద్దేశింపబడిన క్రిమినల్ లా సవరణబిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది.

కమ్యూనిస్టు నాయకుడు భూపేశ్ గుప్త మినహా ఈ బిల్లును ఎవరు వ్యతిరేకించలేదు; నిన్న ఇవాళ్ల ఈ బిల్లుపై 8 గంటలసేపు చర్చ జరిగింది

హోంమంత్రి శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రి చర్చకు సమాధానమిస్తూ కమ్యూనిస్టులు బాగా ఆలోచించుకొని, ఇండియా సైనికదళాలు విదేశాలలో వారు అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోవాలని 1962 మరియు 1947 లో చేసిన తప్పిదాల తిరిగి చేయకూడదని సలహా ఇచ్చారు.

సరిహద్దు వివాదంలో ఇండియా చైనాల సమాన స్థాయిలో భారత కమ్యూనిస్టులు పెట్ట చూస్తున్నారని దీనికి తాము మాత్రమే కాక ప్రతి ఒక్కరు అభ్యంతరం కల్గి ఉన్నారన్నారు కేంద్ర హోంమంత్రి. కమ్యూనిస్టుపార్టీ గత చరిత్ర ఏ విధంగా నడచిందో వివరించారు వీరు.

పూర్ణియా-మాల్డా జిల్లాలకు తీవ్రమైన తుఫాను దెబ్బ

రైళ్ళ రాకపోకలకు, టెలిఫోన్ టెలిగ్రాఫ్ సంబంధాలకు అంతరాయం

పాటిహార్, మే 3

బిహార్‌లోని పూర్ణియాజిల్లా పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా జిల్లాలు సోమ, మంగళవారాలందు తీవ్రమైన తుఫానుకు గురి అయినవి. ఈశాన్య సరిహద్దు రైల్వేలోని పాటిహార్, సింఘాబాదు సెక్షన్‌పై పలుచోట్ల రైల్వే లైనుపై చెట్లుపడి రైళ్ల రాకపోకలకు అవరోధం ఏర్పడింది.

ఈ సెక్షన్‌పై రైళ్ళు నిర్ణీత సమయానికి 6 నుండి పది గంటలు ఆలస్యంగా నడిచాయి. సోమవారంనాడు తుఫాను 8 గంటలు కొనసాగగా మంగళవారం రెండు గంటలసేపు ఉన్నది. టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలకు అంతరాయం కల్గించింది. ఇండ్ల కప్పులు, గుడిసెలు ఎగిరిపోయాయి. గ్రామీణ ప్రాంతాలలో అధిక నష్టపు వివరాలు ఇంకా అందలేదు. సోమవారంనాడు ఈ తుఫానుకు మోకస్థేలు గూడా గురిఅయింది. పొలాలలో నిలువజేసిన గడ్డివాములు పెక్కు గుడిసెలు ఎగిరిపోయాయి.

లావోస్‌కు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం

ఆదేశం అందినవెంటనే బయల్దేరడానికి సిద్ధం

న్యూఢిల్లీ, మే 3

లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షకసంఘం చైర్‌మెన్ ఎస్. పీస్ నేడు ఒక ప్రకటనలో తమసంఘం ఇరువదినాల్గు గంటల వ్యవధిలో లావోస్‌కు బయలుదేరడానికి అన్ని యేర్పాట్లు చేయబడినవని స్పష్టం చేశారు.

లావోస్‌కు బయలుదేరే విషయమై కో చైర్‌మెన్ దేశాలగు రష్యా, బ్రిటన్‌లనుండి ఇంకా యెట్టి ఆదేశాలు అందలేదు. ఐతే ఆదేశాలు యేక్షణంలోనైనా అందేఅవకాశం ఉన్నది.

పర్యవేక్షకసంఘం లావోస్‌కు బయలుదేరడం రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఒకటి లావోస్‌లో యుద్ధవిరమణనహా చైర్‌మెన్‌ల నుండి ఆదేశం. యుద్ధవిరమణ ఒప్పందపు అవకాశాలు ప్రత్యేకంగా ఉన్నాయని వియంటియేన్ నుండి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

యుద్ధవిరమణకై పాథెట్ లావో దళాలన్నిటికి ఆదేశం

లండన్, మే 3

లావోస్‌లోయుద్ధంకావిస్తున్న పాథెట్ లావో దళాలన్నీ యుద్ధవిరమణ పాటించాలని ఆదేశింపబడినట్లు పాథెటు లావో రేడియో ప్రకటించింది.

యుద్ధం సరిగా స్థానికంగా ఉదయము 8 గంటలకు (భారత కాలమానము ప్రకారం 8-30) ఆగిపోవాలని ఆ విజ్ఞప్తిలో ఉంది.

కల్నల్ భట్టాచార్య

కరాచి, మే 3

పాకిస్తానియులు యెత్తుకొనివెళ్ళిన భారత సైనిక ఉద్యోగి కల్నల్ భట్టాచార్య పాకిస్తాన్ సైనికన్యాయస్థానంచే గూఢచారి కేసానికి విచారించబడగలదని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక మహాసభ

జూన్ 5 న రాష్ట్ర ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, మే 3

హైదరాబాద్ జిల్లా గీత పారిశ్రామిక సంఘ కార్యకర్తలు ఖైరతాబాద్ చింతలబస్తీలోని సేవా సదనంలో నిన్న శ్రీ జి. లచ్చన్న ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన సమావేశమై తాము తలపెట్టిన ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక మహాసభ జరుపవలసిన తేదీలు మరియు కార్యక్రమాన్ని గూర్చి చర్చించారు.

1961 జూన్ 5 వ తేదీన ఈ మహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేయ అంగీకరించినందుకు ఈ సమావేశంలో వారికి కృతజ్ఞతలు ప్రకటింపబడినవి. ఈ మహాసభకు అధ్యక్షత వహించడానికి మైసూర్ ప్రదేశ్ ఆర్య ఇదిగార మహాసభ అధ్యక్షులు మరియు స్థాపకులు శ్రీ కె. ఎస్. గురుస్వామిని ఆహ్వానించ నిర్ణయించడమైంది. ప్రభాలింగ గౌడ్ చైర్‌మెన్‌గా ఒక ఆహ్వానసంఘం ఏర్పరచబడినది. దీనికి దయానంద గౌడ్ టి. ఎస్. గౌడ్ కార్యదర్శులు. అవసరమైన యేర్పాట్లు చేయుటకు వివిధ ఉపసంఘాలు గూడా ఏర్పాటు చేయబడినవి.

రాష్ట్రంలో అంటువ్యాధులు

హైదరాబాద్, మే 3

1961 మార్చి నెలలో పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలోమాత్రం కలరా అక్కడక్కడ సోకినట్టు తెలిసింది. మొత్తంమీద 29మందికి సోకితే 17మంది చనిపోయారు. అంతకుముందు మాసంలో సోకినవారిసంఖ్య 88 మరణించినవారు 11మంది. వ్యాధిగ్రస్థులు చివ ప్రాంతాలలోని వారణచర్యలన్నీ తీసుకోబడ్డాయి. ప్రజారోగ్యశాఖ నిమ్మంది 715 కలరా నిరోధక టీకాలను వేశారు.

మసూరికం శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరులు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, అదిలాబాదు, మెదక్ జిల్లాలలో అక్కడక్కడ సోకింది. హైదరాబాదు నగరంలో ఇరువురికి సోకింది. ఇందులో ఒకటి పల్లోండజిల్లా భువనగిరి తాలూకా మరువురికి తాలూకాయింది. మొత్తంమీద రాష్ట్రంలో 818 మందికి సోకగా 98మందిమరణించారు. అంతకుముందు నెలలో సోకినవారిసంఖ్య 259. మరణించినవారిసంఖ్య 68. ప్రమాదప్రాంతాలలో ప్రజారోగ్యశాఖవారు 5028 ప్రాథమికటీకాలతోసహా మొత్తం 47278 టీకాలు వేశారు.

ఈ నెలలో కూడ ప్లేగు వ్యాధి నుంచి రాష్ట్రం దూరంగానేవుంది. అయినప్పటికి వ్యాధి కమకూలంగా వుండే ప్రాంతాలలో నిరోధక చర్యలు తీసుకోబడినవి.

డిప్తీరియా వ్యాధి సోకినందుకు 16 మందిని హైదరాబాదు జ్వర ఆసుపత్రిలో చేర్చుకున్నారు. అందులో ఒకరు మరణించారు.

ఎంటరిక్ జ్వరం తగిలినందుకు అదే ఆసుపత్రిలో 29 మందిని చేర్చుకోగా, వారిలో ఇరువురు మరణించారు.

మోతీలాల్ ఇంజనీరింగ్ కళాశాల

ప్రధాని నెహ్రూచే శంకుస్థాపన

అంబాజోగై, మే 3

కోటి రూపాయల వ్యయంతో మోతీలాల్ నెహ్రూ పేర నిర్మించబడే తిల్లియార్ గడ్డలోని ఇంజనీరింగ్ కళాశాల భవనానికి ప్రధాని నెహ్రూ నేడు శంకుస్థాపనచేశారు

కేంద్రం యేర్పరచే ప్రాంతీయకళాశాలలో ఇది ఒకటి. వచ్చేఆగస్టునుండి పనిచేసే ఈకళాశాల కిల్లింగునిర్మాణం జరిగేవరకు కిరాయి కిల్లింగులో ఉంటుంది. మిగతా ప్రాంతీయకళాశాలలు భోపాల్, మంగళూర్, శ్రీనగర్, దుర్గాపూర్, అమ్రిత్‌సర్, వరంగల్, జాగపూర్ అలా యేర్పరచబడుతవి.

మిలిటరీ పెన్షన్లు

హైదరాబాద్, మే 3

మే 8 వ తేదీ సెలవుగా ప్రకటించినందువల్ల ఆరోజు పెన్షన్ తీసుకోవలసిన మిలిటరీ కుటుంబ పెన్షనర్లు మే 9 వ గాని లేదా మే 10 వ గాని తీసుకోవచ్చునని సికింద్రాబాదు పెన్షన్ పే మాస్టరు ప్రకటించారు.

కార్మిక వివాదం

హైదరాబాద్, మే 3

పనినుండి తొలగించినందుకు ఆంధ్ర రాష్ట్ర పోస్ కార్మికుల సంఘానికి చెందిన శ్రీ కె. జోసెఫ్‌కూ, గుంటూరుకు చెందిన దేవ సాగరి పవర్ ప్రెస్ యజమానులకూ మధ్య పారిశ్రామిక వివాదం యేర్పడినందున తీర్పునై వివాదాన్ని గుంటూరు కార్మిక వ్యాయస్థానానికి పంపటం జరిగింది.

ఐదు జిల్లాలలో జమాబందీ పని

గ్రామాధికార్లు చేయడం లేదట

హైదరాబాదు, మే 3

అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలోని కొన్ని ప్రాంతాల గ్రామాధికార్లు జమాబందీ పనులకు హాజరు కావడంలేదు.

నెల్లూరు జిల్లా ముబుముడిఫిర్కా గ్రామాధికార్లు నిన్న జమాబందీ పనికి హాజరుకాలేదు.

రెవెన్యూలోద్యోగ ప్రతినిధిగా గ్రామాధికార్ల ప్రవర్తన గూర్చి విచారించగా ప్రభుత్వం వీరి చర్యల సహింపలేదని తెలిపారు.

ఇండియా-ఇరాన్ వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, మే 3

గత మంగళవారం టెహరాన్‌లో ఇండియా ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం చేసుకోబడింది. ఈ ఒప్పందం క్రింద ఉభయ దేశాలు ప్రస్తుతం కల వ్యాపార సంబంధాలఅభివృద్ధి పరచడానికి కృషి చేస్తాయి.

ప్రత్యేకించి వివాహములకు శుభ కార్యములకు
పౌడర్, తారుబన, జంగుల, టస్సు చీరెలు
రూ॥ 100 మొదలు, 500 వరకు
తగిన బ్లౌజులు రూ॥ 10 నుంచి 60 వరకు
అన్నిరకముల, పట్టు, శిల్కు, నూలు, చీరెలు లభించును
యెల్లప్పుడు రాగలరని ప్రార్థన
NN నీలకంఠం సర్సిల్కులు
సిల్కు చీరెల బట్టల దుకాణం

మే 1 నుండి ఆచూకీ తెలియని డకోటా విమానం

లోకసభలో రక్షణ మంత్రి శ్రీ మీనన్ వివరణ

న్యూఢిల్లీ, మే 3

పరిహద్దుల్లో సర్లయిలు అందజేసేందుకై ఆగ్రా నుండి మే 1 న బయలుదేరి యిప్పటివరకు ఆచూకీ తెలియకుండా పోయిన ఐ. ఎ. ఎఫ్ డకోటా విషయమై యింకా దర్యాప్తు జరుగుతున్నదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ లోక సభలో తెలిపారు.

యు. పి. లో పైలై అడవులప్రాంతంమీద ఎగురుతూ ఉండగా యీ విమానం ఏమైనదో తెలియరాలేదని వార్త ప్రకటింపబడింది. ఈ సంఘటనపై శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్ వాయిదా తీర్మానాన్ని తేగా దానిపై శ్రీమీనన్ ప్రసంగిస్తూ ఏ ప్రాంతాలలో సర్లయిలు అందజేయడానికి యీ విమానం ఉద్దేశింపబడిందో చెప్పడానికి నిరాకరించారు. ఈవిమానాచారం వెల్లడింపగూడదనదని ఆయన అన్నారు.

తరువాత వాయిదా తీర్మాన చర్చిత పాడనపై పట్టుపట్టబడలేదు.

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం

జాతీయ నాయకులతో యేర్పాటు చేయాలని శ్రీ వి. పి. మీనన్ సూచన

పూనా, మే 3

దేశ వ్యవహారాలను పరిచూచుటకు కేంద్రంలో జాతీయ నాయకులతో కూడిన మిశ్రమ ప్రభుత్వం రావలసి యున్నదని కేంద్ర దేశాంగ మంత్రిత్వ మాజీ కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్ నేడిచటసూచించారు. దేశము అంతరంగికంగానే కాక బైదేశికంగా కూడ విషమ పరిస్థితుల్లో నున్న యీ తరుణంలో యిట్టి ప్రభుత్వం అత్యవసరమని ఆయన అన్నారు.

"మన ప్రజాస్వామిక రాజ్యాంగము, అది పనిచేయువిధానము" అనే అంశంపై "వసంత వ్యాఖ్యానమాల" (వసంత ఋతు ఉపన్యాసావళి) సందర్భములో ఆయన ఉపన్యసిస్తూ పై విధముగా చెప్పారు.

మన దేశములో ప్రజాస్వామ్యం విఫలమగుటకు, పరిపాలనాస్థాయి దిగజారిపోవుటకు ఆయన పెక్కుకారణాలను చూపారు. మనకు శతాబ్దాలకు మూలం కాంగ్రెస్ నియంతృత్వాధికారమేనని శ్రీ మీనన్ జ్ఞాపకపెట్టుతూ భాషావారీ రాష్ట్రాలను నిర్మించుట వల్లను, కేంద్రం చేయు ప్రజాశేషవల్లను రాష్ట్రాల ఆరంభయత్నం, శక్తి కేంద్ర ప్రతిపత్తులయ్యాయని అన్నారు.

భారత విదేశీ విధానాన్ని విమర్శిస్తూ మన దేశము దురాక్రమణ చేయబడిందని, యిది భారత-చైనా దేశాల మధ్యనున్న స్వల్ప పరిహారు విషాదంకాదని, శత్రువులను వెడలగొట్టుటకు మనపై నిర్బంధం యేమిచేసింది బహిర్గతం చేయబడలేదని ఆయన చెప్పారు.

ఢిల్లీ రాజ్యసభ సభ్యులు శ్రీ దేవులపల్లి రామానుజరావు బి.ఏ., యల్. యల్. బి. మరియు ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీప్రధానకార్యదర్శి, తిలక్ రోడ్ (బ్రాగ్గుల కుంట), హైదరాబాద్‌నుండి ఇట్లు తెల్పుచున్నారు.

డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్ వారు ప్రత్యేక కంటిడాక్టరు. వారి వయస్సు 30సం॥ ఉండెను. అనగా 24 సంవత్సరములనుండి నా నేత్రములు డాక్టర్ లుఖ్మాన్‌గారి వల్ల భద్రముగా ఉన్నవి. వారికి నా కృతజ్ఞతలు. నేను నిజాంకాలేజీ విద్యార్థిదశ నుండి గత 20 సంవత్సరములలో 4, 5 మారులు నేత్ర పరీక్ష చేయించి కంటి అద్దములు మార్చితిని. వీటిని తన స్వంత ఖర్చుతో తన వద్దనే తయారుచేయించి ఇచ్చిరి. నా నేత్రములకు చాల మేలు మరియు హాయి గూర్చినవి. వీరు 8 తరముల నుండి ఈ నేత్ర పరీక్షలో అమోఘ అనుభవం గల కుటుంబములోనివారు. వారి వంశానుగత అనుభవ మేమరింత అనుభవము గలుగుటకు కారణము. ఈకారణాన దినదినము ప్రఖ్యాతి వహించుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్‌గారి నుండి నేత్రవ్యాధి బాధితులు తగు సేవ లభింప జేసికొనగలరని తోటి ప్రజారీకానికి నమ్మకమైన సలహా ఇస్తున్నాను.

6-3-59 (సం॥)

మీరును మీ నేత్ర పరీక్ష చేయించుకొని, కంటి అద్దములు ఎన్నుకొనుటకు దేశపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణుని సేవలను పొందండి. స్త్రీలకు ప్రత్యేక వద్దాయేర్పాటు గలదు.

ప్లవ సం॥ వైశాఖ బ॥ చవితి
సా. 5-8 మూల రా. 1-25
ఉ. వ. 10-21 మొ: 11-51 వరకు
రా.వ. 11-55 మొ: 1-25 వరకు
(శాలివాహన శకము: 14-2-1883)
4-5-1961 గురువారము

"పులుఁగులలోఁ బూత్యాం డకములు సారము లైన ధాన్యముల లోనం బొల్లులుఁ బోలెను జూవె మనుష్యులలో ధర్మ రహితాత్ము లుర్వీనాథా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

4 మే 1961
గురువారము

క్షయ వ్యాధి నిర్మూలన

వెనుక బడిన దేశాలను పీడించే బాధలలో అనారోగ్యం చాలా ముఖ్యమైనదని చెప్పవలెను. దారిద్ర్యము, అజ్ఞానము మొదలయిన కారణముల వలన ప్రజలలో అనేక రకముల రోగములు సులభముగా వ్యాపించుటకు అవకాశములు యేర్పడుచున్నవి. పై కారణముల వలననే వెనుకబడిన దేశాలయందు రోగములను నిరోధించుటలో, నిర్మూలించుటలో అనేకమైన చిక్కులు యేర్పడి పెక్కు కష్టములమ యెదుర్కొన వలసి వచ్చుచున్నది.

మనదేశములో చాలసంవత్సరములనుండి ప్రజలను భయకంపితులను చేయుచున్న ప్రమాదకరమైన అంటురోగము క్షయ వ్యాధి. క్షయ వ్యాధితో బాధపడుచున్నవారి సంఖ్య మిక్కిలి యెక్కువగా నున్నది. వ్యాధి నివారణ సౌకర్యాలు స్వల్పముగా నుండుటచేత వ్యాధి పీడితుల సంఖ్య పెరుగుచున్నదిగాని తగ్గుటలేదు. కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు క్షయవ్యాధి ప్రమాదమును చాల సంవత్సరముల క్రిందటనే గుర్తించినవని చెప్పక తప్పదు. పంచవర్ష ప్రణాళికలలో క్షయవ్యాధి నిర్మూలనమునకు చర్యలు తీసుకొనబడుచున్నవి.

కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా క్షయ వ్యాధిని అరికట్టుటకు కొన్ని యితర సంస్థలు కృషి జేయుచున్నవి. అట్టి సంస్థలలో భారత దేశపు క్షయవ్యాధి సంఘము, ప్రపంచ ఆరోగ్య సంస్థ ముఖ్యమైనవి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఐక్యరాజ్యసమితికి అనుబంధించబడి యున్నది.

భారత దేశపు క్షయవ్యాధి సంఘము స్థాపించబడి ఇరవై రెండు సంవత్సరములు గడచినవి. ఈ రెండు దశాబ్దములలో యీ సంస్థ మన దేశములో క్షయ వ్యాధిని దూరము చేయుటకు గణనీయమైన కృషి గావించినది. గడచిన కొన్ని సంవత్సరములలో క్షయవ్యాధి తీవ్రత యేమాత్రము తగ్గినా అది క్షయ వ్యాధి సంఘము సాధించిన ఫలితమని యేచెప్పవలెను. ప్రజల్లో క్షయ వ్యాధి ప్రమాదములను గురించి ప్రచారము చేయుట ద్వారా మరియు క్షయ వ్యాధి నిర్మూలనకు అవసరమైన చర్యలను తీసుకొనుటలో ప్రభుత్వముతో సహకరించుట ద్వారా భారత దేశపు క్షయ వ్యాధి సంఘము తన కార్యక్రమాలను నడుపు చున్నది. ఈ సంఘము పది సంవత్సరాల క్రిందట ప్రారంభించిన టి.బి. సీళ్ల అమ్మకము ద్వారా యిప్పటికి యేబది లక్షల రూపాయలను పోగుచేయగలిగినది; అంతేకాకుండా ప్రజలలో క్షయ వ్యాధిని నిరోధించుటకు తీవ్ర ప్రచారము జరిగినది.

భారతదేశపు క్షయ వ్యాధి సంఘమువారిచే కసౌలీ, మెహరౌలీ, న్యూఢిల్లీ ప్రాంతాలలో ఆధునిక పద్ధతులతో క్షయవ్యాధి చికిత్సా కేంద్రాలు కూడా నడుపబడుచున్నవి. ఈ కేంద్రాలలో క్షయవ్యాధి నిర్మూలనకు కొత్త పద్ధతులు కనుగొనబడుచున్నవి. క్షయవ్యాధి నిరోధమునకు, నిర్మూలనమునకు యీ సంఘము చేయుచున్న బృహత్తరమైన కృషిని ప్రశంసించకుండా యుండలేము. ఇట్టి సంస్థలకు ప్రభుత్వము నుండి కూడా తగిన ప్రోత్సాహము, సహాయము లభించుట శ్రేయస్కరము.

క్షయ వ్యాధి నిర్మూలనములో ప్రభుత్వము చేయుచున్న కృషి వ్యాధి తీవ్రతకు అనుగుణముగా జరుగుటలేదని భావించబడుచున్నది. క్షయవ్యాధి పల్లె ప్రాంతాలకు వ్యాపించి సమస్య యొక్క తీవ్రతను రెండింతలు చేసినది. అందువలన ప్రభుత్వము యొక్క కృషి శీఘ్రముగ, భారీ యెత్తున జరుగవలసి యుండును. ద్వితీయ ప్రణాళికలో 180 చికిత్సా కేంద్రాలను స్థాపించవలసి యుండగా 60 కేంద్రాలు మాత్రం స్థాపించబడినవి. కనీసము యీ కేంద్రాలలో కూడా అవసరమైనన్నిబృందము, ఆధునిక పరికరాలు, మందులు లేవని తెలియు చున్నది. ఇది మిక్కిలి విచారకరమైన విషయము. బి.సి.జి. టీకాల ఉద్యమము కొంత ప్రోత్సాహకరముగా నున్నది. ఇప్పటివరకు పదహారు కోట్లమందికి పైగా పరీక్షింపబడి దాదాపుగా 6 కోట్ల మందికి బి.సి.జి. టీకాలు వేయబడినవి. ఈ ఉద్యమము కొద్ది సంవత్సరాలలో యింకను విస్తృతము కాగలదని అశించవచ్చును.

తృతీయ ప్రణాళిక కాలములో కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థల సహాయముతో భయంకరమైన క్షయవ్యాధి నిర్మూలనమునకు యింకను తీవ్రమైనప్రయత్నాలు చేయగలవని గట్టిగా నమ్ముచున్నాము.

మరో 8 రాష్ట్రాల్లో సాంద్రతర వ్యవసాయ పథకం

లోకసభలో శ్రీ దేశముఖ్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 3

అధిక వ్యవసాయోత్పత్తి పథకాన్ని అమలు పరచుటకు భారతప్రభుత్వము త్వరలో మిగతా 8 రాష్ట్రాలకు తన సమ్మతిని తెలియజేయనున్నట్లు నేడు లోకసభలో వెల్లడించబడింది.

ప్యాకేజి పథకాన్ని కేరళ, ఒరిస్సా మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, మైసూర్, అస్సాం, జమ్మూ మరియు కాశ్మీర్ రాష్ట్రాలలో ఒక్కొక్క జిల్లాకు వర్తింపజేయుటకు యిదివరకే నిర్ణయము తీసుకోబడిందని, వ్యవసాయోత్పత్తి, సహకార సంస్థల దృష్ట్యా ఆయా రాష్ట్రప్రభుత్వాలు సూచించిన జిల్లాలు యెంత వరకు యోగ్యమో ప్రస్తుతము పరిశీలించబడుచున్నదని వ్యవసాయమంత్రి డా॥ పి. ఎస్. దేశ్‌ముఖ్ శ్రీ తంగమణి ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

అంగోలాలో విశాల ప్రాంతం విప్లవకారుల వశం

యు. పి. ఏ. అధ్యక్షుడు జోస్ గిల్మోర్ ప్రకటన

ట్యూనిస్, మే 3

"యూనియన్ ఆఫ్ పాప్యులేషన్స్ ఆఫ్ అంగోలా" (యు.పి.ఏ) అధ్యక్షుడు జోస్ గిల్మోర్ నిన్న యిక్కడి విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ అంగోలాలో 550 కిలో మీటర్ల వెడల్పున 600 కిలోమీటర్ల పొడవున ఉన్న విశాల భూభాగం పోర్చుగీసు బంధాలనుండి విముక్తి పొందింపబడిందన్నాడు.

అంగోలాలో యు.పి.ఏకు 69 వేల సభ్యత్వం ఉందని పోర్చుగీస్ ఆఫ్రికా ప్రాంతమైన అంగోలాలో యిదే ప్రధాన రాజకీయ పక్షమని గిల్మోర్ వెల్లడించాడు

విశాల ప్రదేశం విప్లవకారులచే ఆక్రమించబడి ఉన్నప్పుడు విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవచ్చు కదా అన్న ప్రశ్నకు గిల్మోర్ ఆ విషయం ఆలోచనలో ఉన్నదని త్వరలో అంగోలా విప్లవ ప్రభుత్వం ఏర్పాటవుతుందని అన్నాడు. అక్కడక్కడ పోర్చుగీసుదళాలు విప్లవకారుల ముట్టడిలోఉన్న కోటల్లో ఉన్నాయట. వారికి విమానాల ద్వారా సర్లయిలు అందజేయబడుతున్నాయి.

ట్యునిస్ లోనే ఉన్న అల్జీరియా విలేకేవక్ ప్రభుత్వ యు. పి. ఏకు సంబంధాలున్నా అన్న ప్రశ్నకాయన జవాబని జవాబిచ్చాడు. ఈ ఫ్రంట్ వారు యు. పి. ఏకు రాజకీయపైన నిరసనలాలిస్తూ వచ్చారట. అంగోలావిషయమై ఐక్యరాజ్యసమితి పనిర్ణయాలు తీసుకున్నప్పటికి కాములత్య పెట్టబోమని పోర్చుగీసు ప్రభుత్వం స్పష్టంచేసిందని అంగోలాకు యు. ఎన్. విచారణసంఘాన్ని పంపే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తామని కూడా పేర్కొన్నదని గిల్మోర్ తెలిపాడు.

అయితే ఐక్యరాజ్య సమితి పైతికాధిపత్యం పైతమకు విశ్వాసమున్నట్లు గిల్మోర్ ప్రకటించాడు.

కరీంనగర్ జిల్లా సమ్మేళనం

కరీంనగర్, మే 3

కరీంనగర్ జిల్లా సమ్మేళనం గత మూసము 29, 30 తేదీలలో ప్రభుత్వ కార్యదర్శి, అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ పి. నరసింహం అధ్యక్షతన స్థానిక బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో నిర్వహించబడింది.

మొదటి రోజున జరిగిన సమ్మేళనానికి డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ హరిందుభిఖాన్ అధ్యక్షత వహించారు. ఈ సమ్మేళనములో అధికార వికేంద్రీకరణకు సంబంధించిన వివిధాంశములపై చర్చ జరిగింది. అధికారులు, అనధికారులు అందరూ బాలురు వర్గాలుగా చీలి వికేంద్రీకరణ పథకమునకు ఎదురయ్యే చిక్కులను పరిశీలించారు. ఆ తర్వాత ప్రభుత్వమునకు ఒక నివేదిక సమర్పించబడింది.

రెండవ రోజు సమ్మేళనములో మొదటి రోజు నివేదికపై చర్చ జరిపి దాని విషయమై వారు జరిపిన చర్చా వివరాల నివేదికను ప్రభుత్వానికి సమర్పించి నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్ పరిపాలనా వికేంద్రీకరణ విజయవంత మగునని ఋజువు పరచిందని శ్రీ నరసింహం తమ అధ్యక్షోపన్యాసములో పెల్లడించారు. పథకముల అమలు పరచుటలో కొన్ని లోటుపాట్లు వుండవచ్చు. కాని అవే మంత ముఖ్యమైనవి కావని ఆయన అన్నారు.

మన దేశము ఆర్థికముగా ప్రజాపరాలనే కనుక సహకారము, శ్రద్ధ, కష్టపడి పని చేయుట దేశ ఆర్థికాభ్యున్నతికి ముఖ్యమని శ్రీ నరసింహం తెలిపారు.

ఈ సందర్భముగా జేయ్పాటు చేయబడిన ప్రదర్శనను శ్రీ నరసింహం పాయంత్రము దర్శించారు. కరీంనగర్ పౌరసంబంధ కాళాధికారి, సాంఘిక సంక్షేమాధికారి సాంస్కృతిక కార్యక్రమాలను కూడ యేర్పాటు చేశారు.

అభ్యర్థికి 5గురు డి.సి.సి లేదా 10 మంది క్రియాశీలి సభ్యుల సిఫార్సు

కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘ నిర్ణయం

హైదరాబాదు, మే 3

రాబోవు జనరల్ ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేసే విషయమై కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం యీ దిగువ నిర్ణయాలను గైకొన్నది:

(1) అభ్యర్థిగా నిలబడే వ్యక్తి స్వయముగా దరఖాస్తు పెట్టుకుంటున్నదీ లేదా మరొకరు ఆతనిని అభ్యర్థిగా ప్రతిపాదించినదీ తెలుపు తూ రాష్ట్ర కాంగ్రెస కమిటీకి సభ్యుడైన డి. సి. సి. కి చెందిన 5 గురు సభ్యులు లేదా జిల్లాలోని 10 మంది క్రియాశీలి సభ్యులు అభ్యర్థి పేరును సిఫార్సు చేయాలి (2) కాంగ్రెసు పరాజయము పొందిన స్థానాలంటే ప్రస్తుతము ప్రతిపక్షాల ఆధీనములో ఉన్న స్థానాలు మరియు కాంగ్రెసు టికెట్టు మీదనే ఎన్నికైతరువాత కాంగ్రెసును విడిచిపోయిన వారి స్థానాలు కలిసి లెక్కింపబడాలి. అలాగే మునుపు ప్రతిపక్షాలలో ఉండి తర్వాత కాంగ్రెసులో చేరినవారి స్థానాలను యిందులో లెక్కింప రాదు. (3) ప్రస్తుతము కానున్న సభ్యుడుగా గాని పార్లమెంటు సభ్యుడుగా గాని వ్యవహరిస్తున్నట్లు గుర్తింపబడడానికి వర్కింగ్ కమిటీ నిర్ణయించిన మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. (ఎం. పి. అయితే రు. 2500, ఎం. ఎల్. ఏ అయితే రు. 1000.)

అభ్యర్థిత్వపు దరఖాస్తులు పంపేగడువు తేదీని ఎవరూ అల్లంఘించరాదని గట్టిగా కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టపరిచింది. ద్వివసత్య నియోజక వర్గాలు సమయానికి నిర్దిష్ట పరచని చోట్ల మాత్రము గడువు పొడిగించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు అనుమతించారట.

మాసాయిపేటవద్ద లారీ-బండి ఢీ

అయిదు ప్రాణముల నష్టము

(మా విలేఖరి)

నిజామాబాద్, మే 3

గత శనివారముబాడు మాసాయిపేట సమీపమున ఒకలారీ బండితో ఢీకొన్న ప్రమాదములో బండిపై నున్న ఒక పురుషుడు స్త్రీ లారీపైకూర్చున్న ఒక వ్యక్తి చనిపోయిరి. బండికిగల రెండు దున్నపోతులు వెంటనే చనిపోయినవి. డ్రైవరు మరి ఇద్దరు గాయపడ్డారు.

"రత్నావళి" కృతి సమర్పణోత్సవము

శ్రీ శివశంకరస్వామి అధ్యక్షతన సాహిత్యసభ

ఒంగోల్, మే 3

దైవజ్ఞ శిరోమణి, బాపట్ల పాస్తవ్యులు శ్రీకూచిభట్లప్రభాకరశాస్త్రిచే తెనిగింపబడిన శ్రీహర్ష "రత్నావళి" నాటకము నేటపాతెం పాస్తవ్యులు, స్థానిక ప్రముఖులు శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావుకు నేటపాతెమునందలి శ్రీ సారస్వత నికేతనమున జరిగిన బహిరంగసభలో కృతిసమర్పణ గావింపబడినది.

ఈకృతి సమర్పణోత్సవ సభకు శ్రీ శివశంకరస్వామిఅధ్యక్షతవహించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం సభా సదులకు స్వాగతము చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ శివశంకరస్వామిప్రసంగిస్తూ శ్రీఅడుసుమల్లి శ్రీనివాసరావు పట్టిపూర్తి సందర్భముననే యీ కావ్యము ప్రాతప్రతిరూపమునే సమర్పింపబడినదనియు, యిప్పుడు యీ కావ్యము ముద్రణలో అలంకరింపబడి పాఠకలోకములో విహరింప గలందులకు ఆవిష్కరణ జరుపబడునదనియు, పూర్వకాలమున మహాకవులు వ్రాసియున్న గ్రంథములలో "రత్నావళి"కి అద్వితీయ స్థానము గలదనియూ, అనువాద గ్రాంథ్యమయిన గ్రంథమని పండిత పరిషత్తులు అంగీకరించినగ్రంథమనియూ, అలాంటి ఉత్తమ గ్రంథమును విద్వాంసులయిన శ్రీ కూచిభట్ల ప్రభాకరశాస్త్రి బహుముఖ ప్రజ్ఞావిశేషములను గ్రంథములో యాపాదించి, మిగుల నిపుణతతో ఆంధ్రీకరించివారనియూ, రత్నావళి వ్రాసినది (మూలము) శ్రీహర్షుడే కాని, కాణభట్టుబాణుడనియు, రత్నావళి, నాగానందము, ప్రియదర్శికలకు సాహిత్యములో గొప్ప స్థానమున్నదనియు అన్నారు.

"రత్నావళి" అంధ్రీకరించిన శ్రీ కూచిభట్ల ప్రభాకరశాస్త్రి ప్రసంగిస్తూ కృతిసమర్పణోత్సవంబాడు, శనివారము, నరసింహజయంతి రెండునూ కలిసివచ్చటము విశేషమైన విషయమనియూ, బాటిరోజు "రత్నావళి" భవిష్యత్తును కొంతవరకు సూచిస్తున్నదనియు, పూర్వకాలంలో తమతమ గ్రంథములను రాజులకు అంకితముగా యిచ్చుచుండెడివారనియూ, అందులకు చాలా కారణములున్నవనియూ, కాని తాము నేడు ఎలాంటి డబ్బు అపేక్షించకతమ కృతిని సమర్పించుచున్నామనియూ, తమకు ప్రథమము లో కాళిదాసు నాటకమును ఆంధ్రీకరించవలయునకేఅభిప్రాయంకలదనియూ, కాని పూజ్యులు శ్రీ శెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిలుగారి సలహాల ననుసరించి శ్రీహర్ష నాటకము అనువాదము చేయుచున్నామనియూ, ప్రియదర్శిక రచన, అంకితములు, జరిగిపోయినవనీ, రత్నావళి ప్రస్తుతము జరిగియున్నదనీ, నాగానందము కూడా అనతికాలములోనే సాహిత్య వీథులోనికి వెలువడు వనియూ వివరించారు.

తర్వాత చిరాల హైస్కూలుఉపాధ్యాయవర్గము వారిచే "భువన విజయము" అష్టదిగ్గజములతో కూడిన నాటకము ప్రదర్శించబడినది.

శ్రీ ప్రభాకర శాస్త్రిగారు యీ నాటక రచయిత శ్రీ అచ్యుత కవి గోపాలకృష్ణమూర్తిని పరిచయము చేశారు.

వస్తువులకొరతచే చైనాలో ఎక్కడచూసినా పెద్ద 'క్యూ'లు

అయితే యీ 'క్యూ' లు ఒక ఆర్థిక సిద్ధాంతానికి చెందినఅద్భుతవిషయంగా చైనారచయితలవ్యాఖ్య

హాంగ్‌కాంగ్, మే 3

చైనాలో ఎచట చూచినా ప్రజలు "క్యూ"లలో నిలబడి యుండుటను తాము చూచినట్లు చైనానుదర్శించిన వారు తెలుపుచున్నారు ప్రజలీ విధముగా "క్యూ"లలో నిలుచుండుటకు కారణం అచటనిని యోగవస్తువులలోపించ కొరతేనట. కాని కమ్యూనిస్టు రచయితలు మాత్రం దీనికి యింకోరీతిగా గొప్ప కారణాలు చూపారు.

పెకింగ్ పీపుల్స్ డెయిలీ ప్రకటించిన ఒక వ్యాసములో "నిత్యసాంఘిక ఆర్థిక జీవితంలో మేము తరచుగాన్ని అద్భుతాలు చూస్తున్నాం. ఈ అద్భుతాలు సాధారణంగా కొంత మంది ప్రజలకు లేక వస్తువులకు లేక సంఘటనలకు సంబంధించినవై యుంటాయి" అని యూహ్‌మిన్ - ఇ పేర్కొన్నాడు

"ఒక మనిషి ఏదో ఒక వస్తువును కొనుటకు ఒక కేంద్రమునకు వస్తాడు. ఆ కేంద్రం యితర కొనుగోలుదారులకు భారీ అవసరాలను తీరుస్తూ ఉంటుంది. తన వంతునకు అవచ్చినవ్యక్తి నిరీక్షిస్తుంటాడు. అవిధముగా ఒక రితర్వాత ఒకరుచేరి ఒకచిన్న లేక పెద్ద "క్యూ" తయారౌతుంది. దీనివేగము "క్యూ" యేర్పడడంలోని అద్భుత పరిస్థితి అంటాము."

"ఈ అద్భుతాన్ని మేము "క్యూ" యేర్పడు సూత్రం అంటాం. ఇదొక శాస్త్రం.వ్రాణాళికారచన శాస్త్రంలో యిదొక ముఖ్య విభాగం" అని ఆ వ్యాసంలో వుంది.

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము

గొల్లెపల్లి, మే 3

తెనుపల్లి జిల్లాకు పంచాయతీ సమితి గొల్లెపల్లి గ్రామములో మార్చి 22 నుండి 24 వరకు గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము నడిచినది. 81 మంది గ్రామ సహాయకులు శిక్షణ పొందినారు. ఈ శిబిరము శ్రీ గుమ్మి ఆనంతరెడ్డి (సమితి అధ్యక్షులు) ప్రారంభించినారు. ప్రారంభోపన్యాసములో శిక్షణ శిబిరము, పంచాయతీ రాజ్యము, ప్రజల బాధ్యతల గూర్చి, శ్రీ గోపాల్ శివన్ రావు (బి.డి.ఓ.) గ్రామ సహాయకులు చేయవలసిన విధులగూర్చి మాట్లాడిరి.

మానవతావాది రవీంద్రుడు

డా॥ హుమాయూన్‌కబీర్, జాన్‌కెనెత్ గాల్‌బ్రేత్‌ల జోహార్లు

న్యూఢిల్లీ, మే 3

ఈవారాది అనేక దేశాలలో జరుగుతున్న విశ్వకవిరవీంద్రబాబాటాగూర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఢిల్లీలోని అమెరికా సమాచారశాఖాలయంవారు ఏప్రిల్ 28 న పెద్ద ఉత్సవం ఏర్పాటు చేసి విశ్వకవికి జోహార్లర్పించారు.

భారత శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక శాఖామంత్రి డాక్టర్ హుమయూన్ కబీర్ ఈఉత్సవాన్ని ప్రారంభిస్తూ రవీంద్రుడు మహనీయుడని, మానవతా వాది అని వర్ణించారు. టాగోర్ వీటన్నిటికంటే "వ్యక్తిగౌరవంకోసం, అవిరళ కృషి చేశారు. భారత, అమెరికాల ఆశయం కూడా అదే అని పొక్కిన వాక్యాలు ఉంటాయన. శాస్త్రీయ సాంకేతిక విజ్ఞాన సహాయంతో నిర్వ సంపదలతో మరూగే సమాజాన్ని ఉభయ దేశాలు వాంఛిస్తున్నవి. ఆ విశ్వాసముతోనే కృషి చేస్తున్నవి. టాగోర్ ఆశయము కూడా అదేనని అన్నారాయన.

ఈ ఉత్సవానికి అమెరికా రాయబారి జాన్‌కెనెత్ గాల్‌బ్రేత్ అధ్యక్షత వహించారు. టాగోర్ గద్య పద్య, సంగీతాలలో అతిశేరిన ప్రతిభశాలి అని అలాంటి మహా పండితులు బహు అరుదుగా ఉంటారని, సౌందర్య కళాఖండాలను సృష్టించి ప్రేక్షకులు, పాఠకుల జోహార్లు అందుకున్న కవికి ఉండవలసిన లక్షణాలన్నీ ఆయనలో ప్రోది అయినవని రాయబారి గాల్‌బ్రేత్ వర్ణించారు.

"తివిక ఘట్టాలన్నిటిలోనూ పాంథికసేవకు దోహదం కలిగించే సుందర కవితను చిత్రికలను సృష్టించిన మహాకవికి ప్రత్యేక స్థానం కేటాయించాలి" అని శ్రీ గాల్‌బ్రేత్ చెప్పారు. అటువంటివారురవీంద్రబాబాటాగోర్ అని ఆయన అన్నారు.

అమెరికా రాయబార కార్యాలయంలో పబ్లిక్ ఎఫైర్స్ కౌన్సెలర్ డాక్టర్ డబ్ల్యు. కెనెత్ బిస్ ప్రసంగిస్తూ టాగోర్ సంస్మరణార్థము విశ్వవ్యాప్తంగా జరుగుతున్న ఉత్సవాల్లో యు. ఎస్ ఐ. ఎస్. కూడాపాల్గొంటున్నందుకు తమహర్షాన్ని వెలిబుచ్చారు.

షికాగో యూనివర్సిటీలో కెంగాల్ చదువుల కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎడ్వర్డు సి.డిమాక్, టాగోర్ రచనలు విశ్వరంజకమైనవనిఅన్నారు. "టాగోర్ కవిత, అందలి విషాదాన్నాలు మానవహృదయాలకు హత్తుకుపోయినవి" అన్నారాయన. అమెరికన్ నిపుణుల కార్యక్రమం క్రింద డాక్టర్ డిమాక్ భారత దేశములో జరిగే టాగోర్ శతజయంతి ఉత్సవములో పాల్గొనేటందుకు ప్రత్యేకంగా వచ్చారు. అమెరికాను అయిదు పర్యాయాలు టాగోర్ సందర్శించారని డాక్టర్ డిమాక్ గుర్తుచేసి టాగోర్ "శాంతి సందేశం, ప్రగాఢ దైవభక్తి అమెరికన్ల మెచ్చుకోలు పొందినవి. ఆయనంటే అనురాగం జనించింది. గీతాంజలిప్రసిద్ధి, పిమ్మట నోబెల్ బహుమానం రావటముతో ఆయన జగద్విఖ్యాతుడైనాడు ఆతరువాత వచ్చిన ఆయన ఇంగ్లీషు గ్రంథాలను అమెరికన్ ప్రజలు సౌందర్య కళాఖండాలుగానూ, శాస్త్రీయ కలిగించే ఉత్తమ రచనలుగానూ స్వీకరించారు. టాగోర్ శతజయంతి ఉత్సవ సందర్భములో ప్రెసిడెంటు కెనెడీంద్రేశాన్ని డాక్టర్ డిమాక్ పునరుద్ఘాటిస్తూ టాగోర్ "శేమషీ గరిమ, రచనల్లో ఉదాత్తత, గంభీరత, ఆధ్యాత్మిక సంపద, ప్రేక్షకులను, పాఠకులనుబహుధా రంజింపజేసినవి" అన్నారు. "నా తరములో ప్రజలపై టాగూర్ ప్రభావం అనంత"మన్న ప్రధాని నెహ్రూసందేశాన్ని డాక్టర్ డిమాక్ ప్రస్తావించి "ప్రాచీన, భారతీయ మత భావము, సాహిత్యం, కళలు వీటిలోఅత్యుత్తమ అంశాల సమ్మేళనానికిచిహ్నంరవీంద్రనాథ టాగోర్" అని చెప్పారు.

సాయంకాల కార్యక్రమంలో పాటలు, నృత్యాలు, సంగీతం, టాగోరు గేయ పఠనం మొదలైనవి ఉన్నవి. సూర్యాస్తమానం తర్వాత వినోద కార్యక్రమాలు. యు.ఎస్. ఐ.ఎస్. ఉద్యాన వనంలో రవీంద్ర విగ్రహం వెంట జరిగినవి.

ఎక్స్‌ప్రెస్ డెలివరీ పద్ధతి అభివృద్ధి

ప్రయోగ పూర్వకంగా ఢిల్లీలో పోస్టాఫీసుల అధీనం

న్యూఢిల్లీ, మే 3

ఎక్స్‌ప్రెస్ డెలివరీ సర్వీసు పద్ధతిలో మార్పునకు అభివృద్ధికి గాను కేంద్రం తీవ్రముగా ఆలోచిస్తున్నదని నేడు లోకసభలో కమ్యూనికేషన్ల మంత్రి డా॥ పి. సుబ్బరాయన్ తెలిపారు ఎక్స్‌ప్రెస్ డెలివరీ వస్తువులను ఐట్వాడా టెలిగ్రాఫ్ కార్యాలయాలనుండి పోస్టాఫీసుల అధీనానికి మార్చి ఢిల్లీ-న్యూఢిల్లీలో ప్రయోగ పూర్వకముగా పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రయోగం మే 1నుండి అమలుపరచబడింది.

అంగోలాలో విప్లవ తీవ్రత

పోర్చుగీసు సేనల దమన చర్యలు

లాండా, (అంగోలా) మే 3

గతరాత్రి విప్లవకారులు ఉత్తర అంగోలాలో పెక్కుచోటులు జరిపి గొప్ప నష్టాలకు గురయ్యారని తెలిసింది.

గత ఆదివారం విప్లవకారుల బారి జరుగుతుందా రక్షింపబడిన ముకాకా గ్రామంపై ఒక బారి జరిగినదట పైళ్ళతో కూడిన విప్లవకారులు పెక్కుమంది చనిపోయారు కాని ఒక్క గ్రామవాసికూడా గాయపడలేదు. కొర్మోవా దగ్గర ఒకక్షేత్రంపై జరిపిన దాడి ఫలితంగా 20 మంది ఆఫ్రికన్ కార్మికులు చనిపోయారు. డంబా గ్రామంపై జరిపిన మరోదాడిలో గ

ఆపదలో ఉన్న రైల్వే సిబ్బంది

సహాయార్థం క్రొత్త నిధి

న్యూఢిల్లీ, మే 3

ప్రాకృతిక దుర్ఘటనలు, దీర్ఘవ్యాధులు, ఆకస్మిక మరణము వంటి బాటిపలన ఆపద కలిగిన రైల్వే సిబ్బందికి లేక వారి కుటుంబాలకు సహాయము చేసేందుకై రైల్వే మంత్రి సంక్షేమ సహాయనిధి అనే పేరుతో ఒక క్రొత్త నిధి ఏర్పాటు చేశారు.

ఈ ఫండు నుండి అర్హమైన సందర్భాలలో ధనసహాయం చేయడం, రైల్వేసిబ్బంది నడుపుతున్న సంస్థలకు ఇబ్బందులు తీర్చుటకేందుకై గ్రాంట్ల రూపంలో సహాయం చేయడం వంటివి కూడా చెయ్యాలని భావిస్తున్నారు.

ఈఫండుకోసము కేవలం స్వచ్ఛంద ప్రాతిపదికపై, రైల్వే సిబ్బంది వద్ద నుండి, ఇతర వ్యక్తుల నుండి, సంస్థల నుండి విరాళాలు పోగుచేస్తారు. ఈనిధి సహాయార్థమై జాతుజాలూ, సినిమా ప్రదర్శనలు, విందోద కార్యక్రమాలు, ఆటలు మొదలైన ప్రత్యేక ప్రదర్శనలు ముఖ్యంగా రైల్వే వారోత్సవ సమయంలో ఏర్పాటు చేసి సొమ్ము పోగు చేస్తారు.

నలుగురు సభ్యులతో కూడిన ఒక సంఘం యీ నిధిని నిర్వహిస్తుంది. సిబ్బంది స్వచ్ఛందాలు చూచే రైల్వే బోర్డు సభ్యుడు పదవీరీత్యా ఈసంఘానికి అధ్యక్షులుగా ఉంటారు.

ఖమ్మం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

కమ్యూనిస్టే తరులకు 10, కమ్యూనిస్టులకు 9 స్థానాలు

ఖమ్మం, మే 3

ఖమ్మం మున్సిపల్ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ వారు పార్టీ ప్రాతిపదిక మీద అభ్యర్థులనునిలిపినారు. మిగతా వారిలో ఒక పి.యస్.పి. తదితరులు కాంగ్రెసు వారు స్వతంత్రులు ఉన్నారు.

కమ్యూనిస్టేతరులకు 10 సీట్లు కమ్యూనిస్టులకు 9 సీట్లు వచ్చినవి. కమ్యూనిస్టేతరులలో 1. పి.యస్.పి. 7 కాంగ్రెసువారు ఇద్దరు డాక్టర్లు మొత్తం 10 మంది యున్నారు.

గెలిచిన కమ్యూనిస్టులు వీరు: వి. పురుషోత్తమరావు, గోపాల్ గారు జి. రామచయ్య, బెందారపు రాములు, పోట్లపాలాయణ, పుచ్చాగురుమూర్తి, చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, కమ్మాపుల తోగయ్య, కస్తూరి గోపాలరావు. గెలిచిన కమ్యూనిస్టేతరుల వీరు: గెల్లా శేషయ్య, మేకయిమ్మాం, గుడ్ల సత్యం, కోనా పట్టాభిరామయ్య, ముప్పా స్వామి, పెద్దపవరపు పాపారావు, రంగుభట్ల యజ్ఞ నారాయణ, డా॥ అబ్దుల్ మజీద్, డా॥ ఉపేంద్ర రావు, రంగాలాల్.



కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్‌వాడి, (పూనా జిల్లా)

బ్రాంచి ఆఫీసు:

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.

4-5 దుల్గాభవన్, 111 శాస్త్రిపురోడ్, సికింద్రాబాద్-(ద)

విజయవంతమైన 7 వ వారం

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా॥ మీనాకాయ్, ఆసాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయాలాల్, మిసో ముంతాజ్.

బసంత్ — హైదరాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) — నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

అజంతా — సికింద్రాబాద్ — నేడు 2 ఆటలు: 6-15, 9-15.

బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అల్పాహారము.

(Bahar)

నేడే చూడండి:

ఇంపైన సంగీతమయ చిత్రము

దో ఉస్తాద్

సంగీతం: ఒ. పి. నయ్యర్.

తా॥ షేక్ ముఖ్తార్, రాజ్‌కపూర్, మధుబాల, సులోచన.

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 6-30 మరియు 9-30.

7 వ సంయుక్త వారము

భక్త జయదేవ

అంజలీదేవి, వాగీశ్వరరావు.

సాగర్ - హైదరాబాద్.

రామా - వరంగల్

ఆటలు: 6-00, 9-30.

(Trupix) విజయ విడుదల.

నేడే చూడండి:

వెలుగు నీడలు

తా॥ వాగీశ్వరరావు, సావిత్రి, రేలంగి, గిరిజ.

జగత్ టాకీస్

సైదాబాద్

నేడు 2 ఆటలు: 6-15, 9-30

రేపు 3 ఆటలు: 3-0, 6-15, 9-30

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

శుక్రవారం, మే 5

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: ముకుందమాల 7-00 తె-వా, 7-15 టి. సులోచన: వీణ, 7-40 గాంధీ కథ, (విజయవాడ నుండి రిలే), 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండిరిలే), 1-00 శ్రీ సంసార్ (హిందీ), 1-30 బాలకృష్ణరావ్ తుల్సీ, 1-50 తె-వా, 2-00 బాలకృష్ణరావ్ తుల్సీ, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వరె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక, (ఉర్దూ) 7-00 తె-వా, 7-15 గాంధీకథ(ఉర్దూ), 7-30 కర్ణాటకసంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 మోతీలాల్ నెహ్రూకు శ్రద్ధాంజలి, 9-45 సుగమ్ సంగీత్, 10-00 తె. ఎమ్. డొమింగో: వయొలిన్, 10-10 కాంకృష్ణరావ్ తుల్సీ: భజన్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరె. 6-45 ప్రసార సమాప్తి.

30.66 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వరె. 1-00 టి. సులోచన: వీణ 1-30 హైదరాబాదు ఎ వరె, 2-00 కర్ణాటక గాత్ర సంగీతం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

30.12 మి (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వరె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ వరె. 9-15 కర్ణాటక గాత్ర సంగీతం, 9-30 హైదరాబాదు ఎ వరె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రోదయం ప్రసారవివరాలు, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వరె, 7-40 గాంధీ కథ- గాంధీజీ జీవిత గాథలు, భజన్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 లక్ష్మీశంకర్, 1-30 నాథముని బ్యాండ్, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరీ, 9-00 అం-వా, 9-15 త్యాగరాజ జయంతి సమాప్తోత్సవం 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 తె. వి. రెడ్డి: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

"రవీంద్రనాథ్ టాగోర్"

ఫిల్మ్స్ డివిజన్ డాక్యుమెంటరీ

ప్రత్యేక ప్రదర్శన

హైదరాబాద్, మే 3

రవీంద్రనాథ్ టాగోర్ శతాబ్ద్యుత్సవాలను పురస్కరించుకొని గత సాయంత్రము జుమరుద్ మహల్ టాకీసులో "రవీంద్ర నాథ్ టాగోర్" డాక్యుమెంటరీ చిత్రము ప్రత్యేకాహూతులకు చూపబడింది. ప్రారంభోత్సవమునకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్రగవర్నరు శ్రీ విష్ణు సహాయ్, శ్రీమతి సహాయ్ కూడ యీచిత్రమును తిలకించారు.

ప్రజాశాంతి, సమాచారమంత్రి శ్రీ వి. రంగారెడ్డి ఉత్సవమున కధ్యక్షత వహించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరుతూ భారతప్రభుత్వ సమాచార, ప్రసార ఫిల్మ్స్ డివిజన్‌చే నిర్మింపబడిన టాగోర్ చిత్రం ఆయన ముఖ్య జీవిత ఘట్టాలతో కూడియున్నదని, విశ్వకవి జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయుటకు యీ చిత్రం ఉద్దేశింపబడిందని అన్నారు.

అంతకు శ్రీ కము ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర బూధర్ స్వాగతము చెప్పారు.

"రవీంద్రనాథ్ టాగోర్" చిత్రాన్ని డైరెక్టరు శ్రీ సత్యజిత్ రాయ్ 2 సంవత్సరాలపాటు, మిక్కిలి కృషి చేసి అత్యుత్తమముగా రూపొందించారు. ఈ చిత్రాన్ని జూన్ మాసమునుండి ప్రతి కళాశాలలోను, పాఠశాలలోను ప్రదర్శించుటకు ప్రభుత్వము ఏర్పాట్లు చేయుచున్నది.

చిత్రసమీక్ష.

"భార్యా భర్తలు"

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ వారి "భార్యాభర్తలు" ఇంట నగరములలో దిగ్విజయమైన 10 వ వారం నడుచుచున్నది. ఈ చిత్రం చూచిన వారికి సాంఘికాలకు మళ్ళీ మంచి కాలం వచ్చినదని, ఇంకామంచి సాంఘికాలు రాగలవనే ఆశాభావము కలిగించింది. చక్కనికథ, పటిష్ఠమైన పాత్రపోషణ, హృదయ రంజకమైన సంగీతము, చక్కని హాస్యం, ఈ చిత్రానికి వన్నె తెచ్చినవి.

ఆనంద్ కలవారి బిడ్డగనుక డబ్బు పుస్కలముగా ఉన్నది. యౌవన ప్రాయములో ఉండుట వలన విలాస భూయిష్ఠమైన జీవిత విధానంలో పెడదారిపట్టి తెచ్చినాడు. హేమ లత ప్రేమించి పెండ్లిచేసుకొనమనికోరినది. ఆనంద్ వివాహమనే సంకెళ్ళతో తన స్వాతంత్ర్యం అరికట్టుకొనడానికి అంగీకరించక ఆమె కోరిక నిరాకరించాడు. హేమలత పగబూని తండ్రికి తెలియకుండా, తండ్రి డబ్బు యిచ్చి ఆమెను వదిలించుకొని, చదువు మాన్పించి, స్వగ్రామమునకు రప్పించి కామరది సంస్థలో ఉద్యోగంయిప్పించాడు. ఇదే ఊరిలో శివశ్యామయ్య ప్లీడరు గుమాస్తా. ఈతని కుమార్తె శారద. పరిస్థితుల ప్రోద్బలంవల్ల శారద కాలేజీ పాఠశాలలో ఉపాధ్యాయినిగా చేరుతుంది. ఆనంద్ ఈమెను చూచి ఆకర్షితుడై వెంట బడుతాడు.

ఆనంద్ చెల్లెలు శారద బడిలో చదువుకుంటున్నది. చదువులో వెనుక బడినందున శారదను చదువు చెప్పడానికి తల్లిదండ్రులు నియోగించారు. ఆనంద్‌కు శారదను వేధించడానికి మరింత అవకాశము కలిగింది. ఒకవాడు ఎవరూ లేనిసమయములో శారదను ఇంటికితెచ్చి నిర్బంధించుటకు యత్నించాడు. పరాభవం పొందాడు. ఆమెనే వివాహం చేసుకుంటానని శపథము చేశాడు. భాలాభాలం వివాహముగా గడిచిన శారదను నవతి తల్లి నిందించింది. ఈ వ్యవహారం కలుగురి సోత్సోవడి, తోటి ఉపాధ్యాయినుల మాటిపోటి మాటలకు గురి అయినందున శారద ఉద్యోగానికి స్వస్తి చెప్పినది. కొడుకు పెండ్లి చూడాలని తపిస్తున్న తల్లి భర్తను ఒప్పించి శారదను కోడలుగా చేసుకుంటుంది. ఆనంద్ మనోవేదనము కామదుగా ఎంచుతున్న శారద అతనికి హృదయం అర్పించలేదు. అదే ఇద్దరిమధ్య అగాధమైనది. మాతన దంపతులు స్వామి దర్శనార్థం తిరుపతి వెళ్ళినారు. పనబట్టిన హేమ అక్కడ వీరిని కలుసుకున్నది. తనను ఆనంద్ అక్కడికి రప్పించాడని తొంగి నది. శారదకు జీవితంమీద విరక్తి కల్గినది. శారద జబ్బుపడి చావుబతుకులతో ఉండగా హేమ డబ్బుతీరకు వచ్చినది. ఆనంద్ ఆమెను తరిమివేస్తాడు. భార్య మూలముగా తనలో వచ్చినమార్పును చెప్పుకొనగా, శారద ఆనందించి భర్తను మన్నించింది. ఆనంద్‌ను తొలుత తన వలలో వేసుకొనడానికి యత్నించి, విఫలురాలైన హేమ తిరిగి వారి జీవితం చెడగొట్టుటకు సమకట్టినది. ఒక మాయవన్ని ఆనంద్‌మ తను ఉన్నచోటుకు రప్పించినది. మోసం గుర్తించి కోపంతో ఆమెను చంపాలనుకున్నాడు ఆనంద్. అంత పని చేయలేక పోయినాడు. హేమ డబ్బు పిశాచానికి లోనై పెడదారి పట్టినందున మరియొక విలాస పురుషుడైన అంజనేయులు అంత పని చేసినాడు. ఆ నేరం ఆనంద్‌మీద పడినది. తండ్రిపబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తన ధర్మం నిర్వర్తించ జూసినాడు. ఆనంద్ అన్న రామానంద్ నేరస్థుని బయటపెట్టి ఆనంద్‌ను రక్షించారు.

ఈ చిత్రంలో ఆనంద్‌గా నాగేశ్వరావు, ధర్మారావుగా గుమ్మడి, శారదగా కృష్ణకుమారి నాటక పక్కగా నిర్వహించారనడంలో అశ్చర్యము లేదు.

ఆఫ్రికన్లపైదక్షిణాఫ్రికా పోలీసుల ఆకస్మిక దాడులు

జోహెన్స్‌బర్గు, మే 3

గత రాత్రి దక్షిణాఫ్రికా అంతటా పోలీసు నిబ్బందికి జాగ్రత్త పడవలసిందని ఆదేశాలు పంపబడిన అనంతరం వందలకొలది దక్షిణాఫ్రికా పోలీసులు నేటాల్, జోహెన్స్ బర్గులలోని ఆఫ్రికన్ల పేటలపై యీ తెల్లవారుజామున విస్తృతంగా దాడులకిపారు.

విధ్వంసక చర్యల్ని ప్రోత్సహిస్తూ కరపత్రాలు మున్నగునవాటిని దొరుకబుచ్చుకోవాలన్న ఉద్దేశంతో యీ దాడులు ఇతర నగరాల్లోని ఆఫ్రికన్ పేటల్లో కూడా జరిగాయి. కొంత మంది తెల్లవారి ఇళ్ళలోకి కూడా యీ పోలీసులు ప్రవేశించారట.

పరిధాన నగరాలలో పోలీసు దళాలన్నీ పూర్తి సాయుధంగా గస్తీ తిరుగుతున్నాయి.

ఖమ్మం పంచాయతీ సమితి

హైద్రాబాదు, మే 3

ఖమ్మం జిల్లాకు మే 7 వ తేదీ నుంచి పంచాయతీ సమితి యేర్పాటౌతుందని ప్రభుత్వం ప్రకటించింది.

హంపీ క్షేత్రం వంటి ఉత్తమ కావ్యం 'గోల్కొండ'

శ్రీ జ్ఞానానంద కవికి "కవిలోక విభూషణ" "శారదా వల్లభ" బిరుద ప్రదానం

కాకినాడ, మే 3

కావ్యము లెన్నో నిర్మాయవచ్చును. ఎన్ని వందల పద్యాలనైనా రచించవచ్చును, కాని యటి రసవంతములు కాకపోయిన వానికి కావ్యత్వం ఆపాదించడం నిరర్థకమవుతుంది. రసవంతముగా కొన్ని పద్యములు చెప్పిన కల్పమైనచో దానికి కావ్యత్వసిద్ధి కల్గుతుంది అని డా॥ శ్రీ ఇనటూరి తోగారావు స్థానిక మెట్లారిక్ హైస్కూలు భవనంలో సుప్రసిద్ధాంధ్రకవులు "కవికోకిల" "కవితా విశారద" శ్రీ జ్ఞానానందకవికి ఆంధ్రవాఙ్మయ సమితి పక్షమున జరిగిన సన్మాన సభ కధ్యక్షత వహిస్తూ అన్నారు.

ఆంధ్ర వాఙ్మయసమితి కార్యదర్శి శ్రీ సిరిపురపు గృహానందం సభ్యులకు స్వాగతమిచ్చారు.

శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రి, శ్రీ జ్ఞానానందకవి రచనా ప్రశస్తిని ప్రశంసిస్తూ శ్రీ జ్ఞానానంద కవిపై తాము విరచించిన ప్రశంసాస్తోత్రాన్ని పఠించి ఆంధ్రవాఙ్మయసమితిపక్షమున "కవిలోక విభూషణ" బిరుదమును సభ్యుల హర్షధ్వానాల మధ్య పట్టాలువలో ప్రసాదించారు. విజయవాడ సాహిత్య సామ్రాజ్యం తరపున "శారదావల్లభ"ను బిరుదముకూడ ప్రసాదింపబడినది.

శ్రీ కరణి వాసుదేవరావు ఆంధ్ర వాఙ్మయసమితి పక్షమున సన్మాన పత్రం చదివి శ్రీ జ్ఞానానంద కవిని దుశ్శాలువతో సత్కరించారు. శ్రీ నూతిశట్టు కోటయ్య శ్రీ జ్ఞానానంద కవిపై వ్రాసిన ప్రశంసా పద్యాన్ని పఠించారు. మెట్లారిక్ హైస్కూలు ఉపాధ్యాయుల తరపున శ్రీ ఉపాధ్యాయుల సోమయాజులు సూట పచారు రూపాయలు బహూకరించారు.

పిమ్మట శ్రీ జ్ఞానానంద కవిగారు తాము విరచించి ముద్రింపించని "గోల్కొండ" కావ్యాన్ని గానం చేశారు.

శ్రీ కావ్యం అప్పలాచార్యులు మాట్లాడుతూ శబ్ద మాధుర్యం అర్థ గాంభీర్యం శ్రీ జ్ఞానానందకవి కవితలో ద్యోతక మవుతవన్నారు.

శ్రీ కాకుమాని సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ ఒకానొకప్పుడు మజలీలోన్నతదశలో నుండి నేడు శిథిలావస్థలోనున్న "గోల్కొండ"ను కావ్యం రూపేణా తెలుగు నాటకు నందించిన శ్రీ జ్ఞానానందకవి కవితా వైదగ్ధ్యాన్ని కొనియాడారు.

బహిర్నిక సర్మాట్ శ్రీ బంగారు తమ్మయ్య శ్రీజ్ఞానానందకవియుదార భావాన్ని నిర్మొగమాటాన్ని, నిర్భయత్వాన్ని ప్రశంసిస్తూ పద్యాంశ పద్యముల పఠించి దుశ్శాలువ సమర్పించారు.

శ్రీ కనకదండి గోపాలకృష్ణశాస్త్రి కూడా ప్రసంగించారు.

కృతజ్ఞత చెబుతూ శ్రీ జ్ఞానానందకవి ఇలా అన్నారు: నా తండ్రి వ్యవసాయ కూలి. నేను లోర్డింగులో చదువుతూ సెలవుల్లో ఇంటికి వెళ్ళినా బంధువులైన పిల్లవాండ్రితో పశువుల మేపికిని. దానివలన కొంత రొమ్ము కూర్చుకొని మరల చదువునకు లోర్డింగునకు వెళ్ళేవాడ్ని. చిన్నప్పటినుంచి బాలెందుకోగాని తెలియదు ఆంధ్రము అమరము చదవాలనుకోరిక. చదివాను, కవినయ్యాను. నా తాత తండ్రుల తరంలోగాని అంతకు ముందుగాని మా వంశంలో పద్యస్వతి ప్రసన్నను తెల్వరూలేరు. నావంశములో వస్తాదులైన బళాయ్యులున్నారు. ఎవరూ ఎత్తని సంగిడీల (ఇనుప బండలు) నా తాత ఎత్తేవాడని ప్రసిద్ధి కావున సహజంగా నేను వస్తాదు నవ్వాలి. కాని చిత్రమేమంటే కవి నయ్యాను. ఆంధ్రము—అమరము చదివిన వంతమాత్రమున కవిత్వం పట్టువడదు. భగవంతుని కృపకావాలి. కవిత్వం భగవద్దత్తం. అప్పుడే ఆకవిత్వం రాణిస్తుంది. భగవంతునిలో నాకు విశ్వాసమున్నది. నేను ఏకాంత వేళలో పూర్వవృత్తాంతాన్ని సింహావలోకనం చేసికొంటే వ్యవసాయ కూలి నాని గర్భంలో ఎట్లా కవిగా పుట్టేనో అనిపిస్తుంది. ఇది పరమేశ్వరుని అనుగ్రహం. నా గురు దేవులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి ఆశీర్వచనం. ఈ "గోల్కొండ" కావ్యం ముద్రణపడే భాగ్యం భగవంతుడు కల్గిస్తాడనినమ్ముతున్నానని కృతజ్ఞతాంజలి గావించారు.

డా॥ శ్రీ ఇనటూరి తోగారావు తమ అంకితోపన్యాసంలో స్వర్గీయ కాకాని హంపీ క్షేత్రం తర్వాత అంత ఉన్నత శిఖరాలవంటి గోల్కొండ హంపీక్షేత్రం చదివిన ప్రతిఒక్కడూ కదిలింపబడ్డాడు. అట్లే యీ గోల్కొండ కూడ అన్నారు.

శ్రీ సిరిపురపు కృపానందం వందనాభివాదము చేశాక సభగణమనకాంతీయ గీతాగానంతో సభ సమాప్తమైంది.

వ్యవసాయ కూలీ కేంద్ర సలహాసంఘం సమావేశం

న్యూఢిల్లీ, మే 3

వ్యవసాయ కూలీ సమితి నియమించిన వ్యవసాయ కూలీ కేంద్రసలహా సంఘం సమావేశం యిక్కడ రెండు రోజుల పాటు జరిగి ఏప్రిల్ 30వ అవరయింది. ప్రజాశాంతిసమితి సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సంఘం తొలిసమావేశం ఇదే.

భూమిలేని వ్యవసాయ కూలీలూ, పన్నుకాని రైతులూ దేశ జనాభాలో బాదాపు అయిదోవంతు వున్నారు. దేశములో అమలు జరుగుతున్న అభివృద్ధి ప్రణాళికలు వారి పరిస్థితిలో మెరుగుపరుచుటకు కారణకపోయాయి.

వ్యవసాయ కూలీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి అమలు జరుగుతున్న పథకాలను యీసంఘం సమీక్షించి ఇరుకుగాను తృతీయ పంచవర్ష ప్రణాళికలో అమలుజరిగే కార్యక్రమాలను గురించి చర్చ జరిపింది.

మిగులు భూములను భూమిలేని వ్యవసాయ కూలీలలో పంపిణీ చేయడములో సహకారాలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాలకు తోడు, జిల్లా స్థాయిలోకూడా సహకార సంఘాలుండాలని, అవి కౌలుదారులు సహకరిస్తూ వుండాలని యీ సంఘం సిఫార్సు చేసింది.

ఇప్పటికున్న ప్రభుత్వ భూములను ఇళ్ళ స్థలాలుగా మార్చిగాని లేదా రు. 10 కోట్ల వ్యయంతో స్థలాలు స్వాధీనపరుచుకునిగాని 50 లక్షలవ్యవసాయ కూలీ కుటుంబాలకు ఉచితముగా ఇళ్లస్థలాలు కేటాయించే కార్యక్రమం నిర్వహించాలని కూడా ఈ సమావేశం సిఫార్సుచేసింది. ఇళ్ల నిర్మాణానికిగాను అవసరమయిన సందర్భాలలో కుటుంబానికి రు. 150ల చొప్పున ఆర్థిక సహాయము కూడా చేయవచ్చును.

ప్రజాశాంతి సమితి ఉపాధ్యక్షులు, శ్రీ ఎల్. సంజా కూడా యీ సమావేశములో పాల్గొనగలరు. వ్యవసాయ కూలీల ఆర్థిక పరిస్థితులను తక్షణం మెరుగు పరచవలసి వుందని ఉద్బోధించారు.

సాంకేతిక విద్యాకార్యక్రమాలు

అంతర్జాతీయ వైజ్ఞానిక సంస్థ సహాయము

న్యూఢిల్లీ, మే 3

లోకసభలో శ్రీ అజిత్ సింగ్ పర్వాదీ అడిగిన ప్రశ్నకు సమాధానము ఇస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టరు కె.ఎల్. శ్రీమాలి భారతదేశములో సాంకేతిక విద్య, శాస్త్ర పరిశోధన కార్యక్రమాల కొరకు 1961-62 సంవత్సరానికి గాను 1,587,800 డాలర్లు (రు. 75,80,952.88) మేరకు సహాయము చేయడానికి అంతర్జాతీయ విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ ఆమోదించిందని తెలియ చేశారు.

ఈ సహాయానికి సంబంధించి ఏయే దేశాలు ఇంతకుపూర్వము వాగ్దానము చేసింది తెలుపవలసిందిగా కోరగా అంతర్జాతీయ వైజ్ఞానిక సంస్థ తకు వివిధ కార్యక్రమాలను అనుసరించి అందజేసే సహాయాన్ని అలా దేశాల వారీగా విడదీసి చూడడము అరుదూ ఉండదని కేంద్రమంత్రి సమాధానము చెప్పారు.

స్కూలు పిల్లలకు చవుకగా కేన్వాస్ సంచులు

స్కూలు పిల్లలు వాడుకునేందుకు చవుకగా కేన్వాస్ సంచులు తయారు చేయించాలని ప్రధానమంత్రి చేసిన సూచనపై ప్రభుత్వం చర్య తీసుకుంటోందని కేంద్రవిద్యామంత్రి, డాక్టరు కె. ఎల్. శ్రీమాలి లోకసభలో శ్రీ భక్తదర్శన్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానము చెప్పారు.

కేంద్ర విద్యాసలహామండలి సమావేశములో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి యీ సూచన చేశారు. ప్రధానమంత్రి ప్రసంగము ప్రజలను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపారనికూడా మంత్రి తన సమాధానములో తెలియ చేశారు.

ఫార్వర్డు మార్కెట్సు కమిషన్ సభ్యులుగా శ్రీ సేన్‌గుప్తా నియామకం

బొంబాయి, మే 3

టారిఫ్ కమిషన్ సభ్యులుగా నియుక్తులయిన శ్రీ కె. ఎన్. సేన్‌గుప్తా స్థానంలో 1961 మే 2 నుండి ఫార్వర్డు మార్కెట్స్ కమిషను సభ్యులుగా నుండుటకు శ్రీ నయ్యర్ సూర్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించిందని ఫార్వర్డు మార్కెట్స్ కమిషన్ నిన్న ఒక పత్రికా ప్రకటన వెలువరించింది.

ఇకనుండి ఫార్వర్డు మార్కెట్స్ కమిషన్ శ్రీయుతులు లాలాజగన్నాథ్, నయ్యర్ సూర్‌లను పూర్తికాలసభ్యులుగా, శ్రీ అజిత్ మొయిందార్‌ను పార్టుటైం సభ్యునిగా కలిగి యుంటుంది. ఈ కమిషను అధ్యక్షులుగా శ్రీ ఆర్. దొరైస్వామి ఉన్నారు.

వాణిజ్య వార్తలు

మార్కెటు ధరలు

మినుములు	61-00 65-00
పెసలు	44-00 46-50
శెనగలు	28-00 35-00
పెసర్లు కొ॥	51-00 56-00
కం॥ కొన్నులు	85-00 88-00
,, కొన్నులు	88 00 85-00
మిరపకాయలు	110-00 220-00
పసుపు	85-00 98-00
ఉల్లిగడ్డ కొ॥	8-00 10-00
చింతపండు కొ॥	65-00 86-00
నల్ల పులుపలు	83-00 88-00
తెల్లపులుపలు	145-00 162-00
పద్దలు	
పెద్ద కందిపప్పు	55-00 56-50
చిన్న కందిపప్పు	51-00 52-50
శెనగపప్పు	52-00 54-50
పెసరపప్పు	72-00 76-00
మినుపపప్పు	71-00 72-00
అముదాలు	64-00 66-00
అంగళిండి	42-00 44-00
ఆకాశిదాన చిం॥ 16	85-00 87-00
యెర్ర నువ్వులు	110-00 117-00
అల్లం	51-00 62-00
యెల్లిగడ్డ	55-00 68-00
పల్లుమూకె	21-44 21-50
ధనియాలు	62 00 68-00
అలుగడ్డ	8-50 9-75

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్యాణార్యాబాళాయణ బుర్రంట్ అండ్ కమిషన్ ఏజంట్ ఉప్పుగూడ-హైద్రాబాదు

లోక్ నెం. 4412

హైదరాబాద్, మే 3

(కిలంటల్ ధరలు)

బావకరాంబు	57-00 60-00
గర్కలు	52-00 54-00
సాలక్కులు	56-50 58-50
24 నంబర్లు	62-50 64-50
ఉంగారుతీగెలు	68-00 72-00
గుజ్జులు	58 00 60-50
గాస్టెవియ్యం	49-00 51-00
కుమరువియ్యం	56-00 61-00
దొడ్డవియ్యం	52-50 54-50
కొంకణి గో॥	54-50 59-00
సాంబల్లు	68-00 70-00
కొత్త సాంబల్లు	64-00 69-00
నూకలు	23-00 29-00
వరంగల్ పొం. పొ॥	74-00 74 50
బిన్నీ గోధుమలు	53-00 56-00
శర్బతి గోధుమలు	51-50 54-00
కుమ్మలు	51-00 53-50
కందులు పెద్దవి	41-00 44-00
కందులు చిన్నవి	38-00 41-00

అన్వారుల్ - ఉలూమ్ కాలేజి

కొత్త మల్లేపల్లి

P.U.C. లో కేరబోవు విద్యార్థులకు ప్రత్యేక బోధనా తరగతులు H.S.C. లేక Matric ప్యాసైన విద్యార్థులకు P.U.C. లో చేరినప్పుడు బోధనాభాషా మార్పువల్ల కాలేజీలలో విషయములు తెలిసికొనుట కష్టముగానున్నది. అట్టి విద్యార్థులు కాలేజీలలో P.U.C. లో చెప్పబడు విషయములన్నియు సులువుగా తెలిసికొనగలుగుటకుగాను మే 6 నుండి జూన్ 10 వ తేదీ వరకు ప్రతిదినము ఉదయం 8-30 నుండి 10-30 వరకు ప్రత్యేక బోధనా తరగతులు నడుపబడును. మొత్తం కోర్సుకు ఫీజు 10/- రూ. వివరములు కాలేజి ఆఫీసునుండి పొందవచ్చును. ఫోన్ నెం. 84 24.

లాంబ్రెట్టా! "ఎల్" 175 సి. సి.



రివర్స్ గేర్‌తో త్రీ స్పీడ్ బాక్స్

గరిష్ఠ శక్తి 7 పి. హెచ్. పి. 4,750 ఆర్. పి. ఎమ్.

గరిష్ఠ స్పీడ్: గంటకు 62 కిలోమీటర్స్ గంటకు 38 (ఎమ్. పి. హెచ్.)

ఫ్యూయల్ కన్‌సంప్ 28.5 కిలోమీటర్లు పి.ఎల్.టి. (80 ఎమ్. పి. జి.)

టాంక్ శక్తి: 11.5 ఎల్. టి. (2½ గ్యాలన్లు)

ఆటోరిక్షాలకు రవాణాయోగ్యక చిన్న కార్గోలకు యిముడ్చుటకు తగియున్నది.

రు. 401/- వంపిన ఆర్డర్లు రిజిస్టర్ చేసుక

అతనివంక చూడు

అతనిముక్కు దురద పెట్టును లేచా గొంతు ఇలుబు చేయును.

అతడు ప్రక్కమీద కూర్చుండును లేచా కిటికీవైపు పరుగెత్తును.

అతడు శ్వాస నిర్బంధమును అనుభవిస్తూ ఊపిరాడక ఎగరోజును.

అతని శ్వాస పొట్టది, శీఘ్రమైనది. అతని ఉచ్ఛ్వాసకాసము, దీర్ఘము. దగ్గునప్పుడు రేమత్తును. అతని పెదవులు పాలిపోయినవి.

అతని ముఖము ఒక చరిత్ర చెప్పును.

అది ఉబ్బసము

మూర్ఛపరించిన జాలి మరియు ఆదుర్దా, కన్నీరు చాల అగాధమైనట్లు దీనిని ఆశ, సతిశోషము కలుగునది చేయుము.

నవరత్న కల్ప

సేవించుడు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

సిద్దిపేటలో అగ్నిప్రమాదం

సిద్దిపేట, మే 8

సిద్దిపేట గ్రామములో ఏప్రిల్ 25న పగలు పేద చెప్పులవారి పూరిగుడిసె పరశురామప్రతి అయినది. ప్రక్క యిండ్లకు మంటలు వ్యాపించకుండా శ్రీ పంగపల్లారెడ్డి (మార్కెటింగ్ కమిటి అధ్యక్షులు) వాయకశ్వాన కార్యకర్తలు కృషిచేసి మంటలార్పివారు. సుమారు 750 రూపాయల నష్టం సంభవించినట్లు అంచనా వేయబడుతున్నది.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

1961 ఏప్రిల్ 1 నుండి అమలులోఉన్నట్టి సెంట్రల్ రైల్వే టైమ్‌టేబిల్ యొక్క 88 వ పేజీలోని దిగువ గమనిక (ఇ) అంశములో వున్న ప్రకారము విజయవాడ-నికింద్రాబాద్- కాచిగూడ జనశతాబ్దీ రాత్రి నడచునట్టి ప్రైవిక్లీ 8 వ తరగతి కంపార్టుమెంటు మంగళవారములు, గురువారములు, శనివారములలో శాక సోమవారములు, బుధవారములు, శుక్రవారములలో 21-10 గంటలకు నెం 334 ద్వారా సికింద్రాబాద్ మండి బయలుదేరునని ఇందుమూలమున ప్రయాణికులకు తెల్పనైనది పూర్వము టైమ్ టేబుల్స్‌లో చూపబడిన ప్రకారము సికింద్రాబాద్-మహమ్మదాబాద్- బీదర్-పర్లీ వైద్యనాథ్ సెక్షనులలో నడుచుచున్న మిక్స్‌డ్ రైళ్లలో పొచ్చు తరగతుల పర్చాట్లులేవని కూడ తెలుపబడుచున్నది.

రేపే బ్రహ్మాండమైన విడుదల

హిందూ సాంఘికాయములు సంస్కృతిని చక్కగా చిత్రించిన అద్భుత గాథాచిత్రము.

యష్. ముఖర్జీ అండ్ ఫిల్మాలయాస్ వారి

హం హిందుస్తానీ

(ఈస్టరన్ కలర్)



తా: సునీల్ దత్, పాలక్, జాయ్‌ముఖర్జీ, ముబారక్, బీలాచట్నీస్, ఆగ, శ్యాంఛటర్జీ.

దర్శకత్వం: రాయ్ ముఖర్జీ — సంగీతం: ఉషాఖన్నా

దీపక్ మహల్ హైదరాబాద్ — అజంతా నికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 11-30; 3-00; 6-15; 9-30 గం॥ — శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-00; 6-15; 9-30 గం॥

దీపక్ లో ప్రతిరోజు ఉ॥ 11-00నుండి1-00 గం॥ మరియు ఆటలసమయమున అజంతాలో ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్ కలదు.

(Trupix) — చిత్రకళా పిక్చర్స్ రిలీజ్.

10 వ సంయుక్త వారము!

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు

నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం, గిరిజ, గుమ్మడి, పద్మనాభం.

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ నికింద్రాబాద్ — శ్రీనివాస్ వరంగల్.

నేడు 2 ఆటలు: 6-00, 9-30.

—నవయుగ.

నేడు సా॥ 2-30 గం॥ మ్యాటినీ

బొమ్మల పెళ్లి

తా: శివాజీగణేశన్, జమున, రమణారెడ్డి గుమ్మడి, సూర్యకాంతం.

కమల్ టాకీస్ చాదర్‌ఘాట్.

రేపు సా॥ 3-15 నుండి ప్రారంభం

పి. కె. ఫిల్మ్స్ వారి

మిట్టీ మె సోనా

సంగీతం: ఎ. పి. నయ్యర్.

తా: ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, నజీర్ హుసేన్, మనోరమ, ఎస్. కె. ప్రేమ్, నిర్మలాఛటర్జీ, ఆగ.

నిర్మాత: ప్రదీప్‌కుమార్. — దర్శకత్వం: చందర్ సైగల్.

లిబర్టీ బషీర్‌బాగ్. — ప్రకాష్ మంగళ్‌హాట్. — మనోహర్ నికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-15 మరియు 9-30,

ప్రిబాక్ లో ప్రతిరోజు మ్యాటినీ.

(Nima) — శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

నగర వార్తలు

మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా శ్రీ బర్మన్ ఎన్నిక

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘ కార్యనిర్వాహకవర్గమునకు రెండిన 9మంది సభ్యులదే యీమధ్య పదవీచ్యుతి గావింపబడిన ఉద్యోగుల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ అమర్ నాథ్ బర్మన్ సంఘాధ్యక్షులుగా ఎన్నికై తన ప్రత్యర్థులకు అత్యంత ఆశ్చర్యాన్ని కలిగించారు. మునిసిపల్ ఉద్యోగులు "మే" దినసందర్భముగా రాజీనామాగీకు ఉద్రేగంపులో వెళ్ళి అచట సర్వసభ్య సమావేశమును జరిపినపుడు యీ విచిత్రి పరిణామము సంభవించింది అధ్యక్షతన హోరాహోరీ కార్యనిర్వాహక వర్గము నేర్పాటు చేయుటకు, ఇతర వర్గముల ఎన్నికల నిర్వహించుటకు సర్వసభ్య సమావేశము శ్రీ బర్మన్‌కు సంపూర్ణాధికార మిచ్చింది

ఆంధ్రప్రదేశ్ ముద్రాపకుల సంఘం

ఆంధ్రప్రదేశ్ ముద్రాపకులసంఘం వార్షిక సమావేశము ఏప్రిల్ 30వ నారాయణగూడాలోని సంఘ కార్యాలయములో జరిగి 1961-62కు యీ దిగువ మూడవ కార్యవర్గము ఎన్నుకోబడింది

ఎస్ కృష్ణారావు (సిటిజన్ ప్రెస్-అధ్యక్షుడు), పి మునీంద్ర (కమర్షియల్ ప్రింటింగ్ ప్రెస్-ఉపాధ్యక్షుడు) హరికిషన్ బజాజ్ (హిందుస్థాన్ ప్రింటింగ్ ప్రెస్-ప్రధాన కార్యదర్శి), ఎస్ బడేసాహెబ్ (శివాజీప్రెస్), వి ఆర్ రెడ్డి (కిసాన్ ప్రెస్-సంయుక్త కార్యదర్శులు), జి నారాయణరావు (శ్రీలక్ష్మి ఆర్టుప్రెస్ - కోశాధికారి), ఎ వి. బాగన్ (ఉస్మానియా ప్రింటింగ్ వర్క్సు),ఎస్.గండారెడ్డి(భారత్ ప్రింటింగ్ ప్రెస్), కృష్ణరావుపిళ్లై(కృష్ణ వాసఇంటర్నేషనల్ ప్రింటింగ్ ప్రెస్) వి.వి హేంచందర్ (వి వి ఆర్. జాల్ రెడ్డి అండ్ కంపెనీ), పి నారాయణస్వామి (అజంతా ఆర్టు ప్రెస్), వి ఎస్ రాధాకృష్ణ (వెంకటేశ్వర ప్రింటర్స్), మహ్మద్ బీఖాన్ (హైదరాబాదు ప్రింటింగ్ వర్క్సు), కమలాకర్ (మ్యూజిక్ రెడక్స్). డి రాజుస్వామి(భాగ్యనగర్ ప్రింటింగ్ ప్రెస్)

నిజామాబాదు పురపాలకసంఘ అధ్యక్షత

(మా ని)

నిజామాబాదు, మే 8

నిజామాబాదు పురపాలక సంఘ సభ్యులసంఖ్య 34 ఇందులో 19 గురు సిటిజన్ కమిటివారు, 11గురు జనతా కాంగ్రెసువారు, ఇద్దరు స్వతంత్రులు, ఇద్దరు కమ్యూనిస్టులు యున్నారు. సిటిజన్ కమిటీలో అధ్యక్ష స్థానానికి శ్రీ గంగాధర్ గౌడ్, శ్రీహరి రావాయణ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె గంగాధర్ పేర్లు వినబడుచున్నవి. శ్రీ గంగాధర్ మొన్నటి పురపాలక సంఘ ఎన్నికలలో కౌన్సిలర్‌గా ఎన్నుకోబడినారు

నేడు సా॥ 2-30 గం॥ మ్యాటినీ

బొమ్మల పెళ్లి

తా: శివాజీగణేశన్, జమున, రమణారెడ్డి గుమ్మడి, సూర్యకాంతం.

కమల్ టాకీస్ చాదర్‌ఘాట్.

ఉచిత దంత చికిత్సా శిబిరం

డాక్టరు అచ్చమ్మ జార్జిచే నిర్వహణ

విజయవాడ, మే 8

కేరళ వైద్యురాలు శ్రీమతి అచ్చమ్మ జార్జి రెండు రోజుల పాటు లబ్బీపేటలో గల మూతాకి సంరక్షణ కేంద్రంలో నిర్వహించిన ఉచిత దంత చికిత్సా శిబిరము ముగిసింది బహుకాలముగా జీర్ణించిపోయిన దంత వ్యాధులను కూడా డాక్టరు అచ్చమ్మ బహునైపుణ్యంతో చికిత్స చేశారు 284 మంది దంతరోగులు ఈ శిబిరంలో చికిత్స పొందారు.

10 ఏండ్లలోపు చిన్నవారికి కూడా దంత వ్యాధులు ఎక్కువగా వున్నట్టుగా ఈ శిబిరము వివరాలు తెలుపుతున్నాయి

ఈ శిబిరాన్ని నిర్వహించడానికి సౌత్ ఇండియా రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. ఎస్ చాలు, డైరెక్టరు శ్రీ పాండురంగ గోపాలరావు షాన్‌బాగ్ ఎంతగానో తోడ్పడ్డారు

విద్యోదయ పిల్లల పాఠశాల ప్రథమ వార్షికోత్సవము

విద్యోదయ పాఠశాల వార్షికోత్సవము శ్రీ శాకరవర్తి భావనారాయణ అధ్యక్షతన క్రింద జరిగింది.

ప్రిన్సిపాలు శ్రీమతి మైసేని జయప్రద, పాఠకవర్గము కార్యదర్శి శ్రీ పొన్నం వీరభద్రయ్య తమ నివేదికలు చదివారు

శ్రీయుతులు తిరుమల రెడ్డి భగవాని లోకాల చిరంజీవిరావు, పుల్లేల వెంకటేశ్వర్లు ప్రసంగించారు

పిల్లల వినోద ప్రదర్శనాలు జరిగినాయి (స్వ వి)

శ్రీ రవీంద్ర గ్రంథాలయము ఎన్నికలు

కాయంపేట, మే 8

శ్రీ రవీంద్ర గ్రంథాలయ సర్వసభ్య సమావేశము 25 వ తేదీన గ్రంథాలయాధ్యక్షులగు శ్రీ వలువాడు వేంకట మల్లయ్య అధ్యక్షతన జరిగినది కార్యదర్శి నివేదికా సమర్పణానంతరము కాలోపు సంవత్సరమునకై ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకొనబడినది:

అధ్యక్షులు: వలువడాడు వేంకట మల్లయ్య, ఉపాధ్యక్షుడు మామిడి శ్రీరాములు, కార్యదర్శి - పామల ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి: ఆడెపు రామయ్య, కోశాధ్యక్షుడు కం వెంకట రమణయ్య సభ్యులు: జానని మల్లేశం, మామిడి సర్వయ్య, జానని సంప్పయ్య, మామిడి దామోదర్, శివచారి మల్లయ్య, పన్నాటి వీరస్వామి.

లలితకళా సమితి 6 వ వార్షికోత్సవము

హుజూర్నగర్, మే 8

ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్బులో హుజూర్నగర్ డివ్యూటి సీనియర్ ఇన్‌స్పెక్టరు శ్రీ తమ్మాపోటిరెడ్డిఅధ్యక్షతన హుజూర్నగర్ లలితకళా సమితి 6 వ వార్షికోత్సవము ఏప్రిల్ 28న జరిగింది శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు దైవప్రార్థన చేశారు

అధ్యక్షులు హుజూర్నగర్ లలితకళా సమితిచేయుచున్న కృషిని గొనియాడి యువకులు ఉద్యోగస్థులు అందరు సమితి అభివృద్ధికి తోడ్పడాలన్నారు

ప్రధాన కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు లలితకళా సమితి చరిత్రను వివరించారు శ్రీ చావలి వెంకటేశ్వర్లు సమితి కర్తవ్యమును విశదీకరించారు

ఆంధ్రప్రదేశ్ లోనిలలితకళాసమితులన్నింటికి ద్రవ్య సహాయము చేయ కేంద్ర ప్రభుత్వము వారిని అభ్యర్థించుచు తీర్మానించారు. కాబోవు సంవత్సరమునకు కార్యనిర్వాహక వర్గ సభ్యులను ఎన్నుకున్నారు

గౌరవాధ్యక్షులు ఎస్ టి. రామారావు, అధ్యక్షులు, బొమ్మారెడ్డి బుచ్చిరెడ్డి ఉపాధ్యక్షులు బొప్పన జగ్గయ్య. ప్రధాన కార్యదర్శి కోగంటి దుర్గామల్లికార్జునరావు, సహాయ కార్యదర్శి, జి టి రాజు, కోశాధికారి మిక్కిలినేని సుబ్బారావు సభ్యులు, పి వి. చలపతిరావు. కె ప్రసాదరావు,చావలి వెంకటేశ్వర్లు, బొమ్మారెడ్డి, అర్జునరెడ్డి, బొల్లా వెంకటేశ్వరరావు, కొల్లి రామకృష్ణారెడ్డి, గడియారం సుబ్రహ్మణ్యం వందన సమర్పణం చేశారు.

అంగోలా విప్లవ సంఘటనలో 30 మంది ఆఫ్రికన్ల మరణం

లిస్బన్, మే 8

ఉత్తర అంగోలా కాఫీతోటవాసమీపములో ఒక కేత్రము పై నిన్న పెషీన్ గనులను ప్రేబుతూ విప్లవకారులు దాడి జరిపిన ఫలితముగా 30 మందికైనా మరణించారని లిస్బన్ వార్తాపత్రిక డియారియో పాపులర్ ప్రకటించింది. చనిపోయిన వారంతా పోర్చుగీస్ వారు విదేశీయులైన ఆఫ్రికన్లే నట.

ఒడెస్సా యూనివర్సిటీలో టాగూర్ ప్రదర్శన

ఒడెస్సా (ఉక్రెయిన్), మే 8

"చనిపోవటము నాకు యిష్టము లేదు; యీ ఆనందమయ ప్రపంచములో, ప్రజల మధ్య శాశ్వతముగా జీవిస్తూ ఉండాలన్నదే నా కాంక్ష"- ఈ టాగూర్ మాటలు, ఆ భారత మహాకవయిత శతజయంత్యుత్సవము సందర్భముగా ఒడెస్సా ప్రభుత్వ విశ్వ విద్యాలయము యేర్పాటు చేసిన ప్రదర్శనకు తల మానికంగా ఉంచబడ్డాయి

ఈ ప్రదర్శన టాగూర్ జీవితాన్ని గురించి, ఆయన రచనలను గురించి సందర్శకులకు తెలియ జేస్తున్నది. 1930 లో రవీంద్రనాథ్ టాగూర్ సోవియట్ దేశాన్ని సందర్శించి నప్పటి విషయాలకు యీప్రదర్శనలో మొక్కువ స్థానము యివ్వబడింది టాగూర్ జీవితము, రచనలను గురించి తెలియజేసే వస్తువులకు, టాగూర్‌ను గురించి "భారత సందర్శనము" అన్న గ్రంథములో జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన మాటలు శీర్షికలుగా ఉంచబడ్డాయి

సోవియట్ దేశములో ప్రచురింపబడిన టాగూర్ గ్రంథాలు యీ ప్రదర్శనలో మొక్కువగా ప్రదర్శించబడ్డాయి 1915 లో 8 సంపుటాల్లో ప్రచురింపబడిన టాగూర్ రచనలు వాటిలో ఉన్నాయి మహా రచయిత ఛాయాచిత్రాలు గూడా అనేకము ప్రదర్శింపబడ్డాయి.

టాగూర్ రచనలు ఒడెస్సాలో బహుళ ప్రచారములో ఉన్నాయి ఒడెస్సా నగరములోనే టాగూర్ రచనల పన్నెండు వేల ప్రతులు అమ్ముడు పోయాయి. పన్నెండు సంపుటాల్లో ప్రచురింపబడనున్న రచనలకు వెయ్యిమంది చందా కట్టారు

ఇల్లెందు, గార్లలలో టెస్తవారి సహకార సంఘాలు

ఖమ్మం, మే 8

ఖమ్మంజిల్లా గార్ల, ఇల్లెందుల్లోను; అదిలాబాద్ జిల్లా చిమ్నూర్, కాందూర్, లెల్లంపల్లీలలోను క్రైస్తవారి సహకార (ప్రాథమిక) సంఘాలను హైదరాబాద్ క్రైస్తవారి కేంద్ర సహకారసంఘం యేర్పాటు చేసింది ఊరంట్ల ప్రమోటర్ల సమావేశాలు జరిగినవి. సమావేశాలలో హైదరాబాద్ క్రైస్తవారి కేంద్రసహకారసంఘ కార్యదర్శి శ్రీ పి ఎల్. పాపయ్య సహకార సంఘాల మత్స్యశాఖ కేంద్ర శాఖాలయాల సబ్ రిజిస్ట్రార్ శ్రీ ఎమ్ కృష్ణమూర్తి ఉపన్యసించారు

ఇల్లెందు క్రైస్తవారి సహకార సంఘాధ్యక్షులుగ శ్రీ కోలంభీమయ్య, కార్యదర్శిగ శ్రీ కోటగిరి సత్తయ్య గార్ల సంఘాధ్యక్షులుగ, శ్రీ కాలయ్య, కార్యదర్శిగ శ్రీ వెంకటేశ్వరు ఎన్నుకోబడినారు

పండుసంపుటాల్లో టాగూర్ రచనల ప్రచురణ

రవీంద్రనాథ్ టాగూర్ కవితా సంపుటి ఒకటి మాస్కోలో ప్రచురింపబడింది "నాలుగు జీవితాలు" అన్న టాగూర్ కథ యిప్పుడు మొట్ట మొదటి సారిగా ప్రత్యేక సంపుటముగా ప్రకటింపబడింది

రవీంద్రనాథ్ టాగూర్ శత జయంత్యుత్సవము సందర్భంగా సోవియటు దేశంలో టాగూర్ రచనలు 12 సంపుటాల్లో ప్రకటింపబడుతున్నాయి 1955-1957 లో ప్రకటింపబడిన ఎనిమిది సంపుటాల ప్రచురణకంటే యీ ప్రచురణ సమగ్రముగా ఉంటుంది ఈ ప్రచురణ లోయిదివరకు ప్రకటింపబడని కొత్త గీతాలు వచన గీతాలు ఉంటాయి.

పన్నెండు సంపుటాల ప్రచురణా 1964 కల్లా పూర్తవుతుంది మొదటి సంపుటి అప్పుడే అచ్చవుతున్నది

దేవరకొండ తాలూకాలో 8 వేల ఎకరాల బంజరు భూముల పంపకం

దేవరకొండ, మే 8

దేవరకొండ తాలూకాలో లావుని స్కీము క్రింద ఇప్పటి వరకు పేద ప్రజలకు, హరిజనులకు, రాజకీయ బాధితులకు మూడు వేల ఎకరములకు పైగా బంజరు భూములు పట్టాపై ఇవ్వబడినవి. శ్రీయుతులు ఎస్. ఎం. ఇస్మాయిల్ (తహశీల్దారు) సి. వి. కృష్ణారావు (స్పెషల్ డిప్యూటి తహశీల్దారు) ఈ విషయములో తమ కృషిని చురుకుగా సాగిస్తున్నారు.

పత్తికల్లుకు విరాళం

చింతపల్లి, మే 8

శ్రీ బి. పట్టాభిరామారావు (పంచాయితి సమితి చింతపల్లి క్లాకు అధ్యక్షులు) పండిత్‌పంత్ క్లబ్ కొరకు రూ. 100/- విరాళముగా అర్పించిరి. ఇందులకు శ్రీ కంచర్ల మధుసూదన్ రెడ్డి (క్లబ్ కార్యదర్శి) వారి తరపున మేనేజింగు కమిటి తరపున కృతజ్ఞతలు తెలుపుచున్నారు.

వేధిపాలకులు

ఐందరు తాలూకాలో రెండవపైరు

అయ్యా!

ఐందరు తాలూకాలో చాలా చాలా పైరు నీరులేక ఎండి పోవుచున్నది నీరు పల్లయి కావడములేదు రైతులు ఆందోళన చెందుచున్నారు వెంటనే నీరు పల్లయి చేయగలందులకు ప్రభుత్వముకారిని గోరుచున్నాను

ఇట్లు

కోగంటి దుర్గామల్లికార్జునరావు

చట్టవ్యతిరేక తూకాల స్వాధీనం

హైదరాబాదు, మే 8

హైదరాబాదు నగర 1వ సర్కిలు తూకాలు, కొలమానాల ఇనస్పెక్టరు ఏప్రిల్ 27న నింబోలిఅడ్డ, కాచిగూడ, బర్కత్‌పుర నారాయణగూడ, నల్లకుంట, ఆడిక్మెట్, రామనగరం, ప్రభుత్వ ఇంజర అనుపతి, చిక్కడ్‌పల్లి ప్రాంతాలలో దాడిజరిపి 861 చట్టవ్యతిరేక మయిన పాత తూకాలను స్వాధీన పరచుకున్నారు అంటనగరాలలోని ఇతర ప్రాంతాలలో కూడ ఇలాంటి దాడులు జరుపవలసిన్నాలు జరుగుతున్నాయి

సహకార చక్కెర ఫ్యాక్టరీల సంఘం

ఈ క్రింద పేర్కొన్న సభ్యులతో ప్రభుత్వం సహకార చక్కెర ఫ్యాక్టరీల సంఘాన్ని ఏర్పాటుచేసింది -

ప్రధాన కార్యదర్శి (అధ్యక్షుడు) పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి వ్యవసాయశాఖ కార్యదర్శి ఆర్థిక శాఖ కార్యదర్శి వ్యవసాయశాఖ డైరెక్టరు పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు సహకార సంఘాల రిజిస్ట్రారు (సభ్యుడు, కార్యదర్శి-)

ఈ సంఘంవారు సాధారణంగా అరుదు ఒక పర్యాయం సమావేశమై రాష్ట్రంలోని సహకార చక్కెర ఫ్యాక్టరీల కృషిని సమీక్షిస్తారు

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం

రాష్ట్రంలో గత మార్చి నెలలో ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం క్రింద 969 మంది కార్మికులు నమోదు చేయబడినారు ఆస్వస్థత సౌకర్యం ప్రసూతి సౌకర్యం, ఆశ్రితులకు లభింపజేసే సౌకర్యం తదితర సౌకర్యాల క్రింద యీ నెలలో రు 71 821 84 మొత్తం చెల్లింపబడినది ఈ కాలంలో మొత్తం 868 ప్రమాదాలు సంభవించాయి భీమా చేసిన 86,221 మంది కార్మికులకు ఇంజక్షన్లు ఇవ్వడమైనది.

1956 వ సంవత్సరపు ఉద్యోగుల ప్రభుత్వ భీమా చట్టం 4,5 వ అధ్యాయాలు ప్రస్తుతం హైదరాబాదు, విజయవాడ ఏలూరు, గుంటూరు, మంగళగిరి, విశాఖపట్నం నెల్లిమర్ల చిట్టివలస, వరంగల్, నిర్మూర్-కాగజ్‌నగర్, ఆదోని, కాకినాడలలో అమల్లోనున్నాయి

పెండి,బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం 4690.

హైదరాబాదు, మే 8

బంగారము	142-25
ఆశోక్ చీరలు	142-50
సవరన్	95-00
పెండి 100 తు.	240-00
చిల్లర	2-44

రాష్ట్రపతి భవన్‌కు రెండుమైళ్ళు పశ్చిమాన ఏర్పాటవుతున్న బుద్ధజయంత్యుద్యానం. ఇది మొత్తం 400 ఎకరాల్లో ఏర్పాటవుతుంది. ఈ ఉద్యానం ఏర్పాటుకు కృషి 1959లో ప్రారంభమైంది.

అమ్మకమునకు

1947 మోడల్ కారు మరియు రోలిఫ్లెక్స్ కెమెరా 2.6 రెండూ మంచి కండిషన్ లో వున్నవి అమ్మకమునకు గలవు.

సంప్రదించండి:

ఫోన్ నెం 84289

ఇంటి నెం. 3-6-387

హిమాయత్‌నగర్.

నేడే చూడండి:

ఎల్. వి. లక్ష్మణ్ వారి

మేమ్ దీదీ

తా: కనూజా, జయంత్, దేవిక, కుముద్ లలితాపవార్.

డైరెక్షన్: హృషీకేశ్ ముఖర్జీ.

సంగీతం: సలిల్ చౌధరి

ప్రభాత్ అలంకార్ హైదరాబాద్ నికింద్రాబాద్

ఆటలు: 6-30, 9-30

—అన్నపూర్ణ పిక్చర్స్ రిలీజ్.

మీ సౌకర్యమునకు ఇప్పుడే వచ్చినవి:

యూనివర్సల్

డీలక్స్ టేబుల్ పంఖాలు:

1. గట్టి నిర్మాణము.
2. చాలా సున్నితముగా నడచును.
3. అందముగా కనుపించును.
4. తక్కువ విద్యుత్.
5. ఎక్కువ గాలి నిచ్చును.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రైవేట్ లిమిటెడ్.,

2. రాష్ట్రపతిరోడ్, పోస్టుబాక్స్ నెం 79, నికింద్రాబాద్.

గ్రామ్స్: "సైకల్" ఫోన్: 74691.

మరియు "కలింగ" వాటర్ క్లీ గ్యాసెస్ పంపులు. అన్నివిధములైన జి. ఐ. క్లీ గస్ మెంటల్ పైప్ ఫిట్టింగ్స్ "ఫినోలెక్స్" పి. ఎ. పి. ఇనులేటెడ్ కేబుల్స్ "మ్యూస్" స్టీల్ బీరువాలు, తలుపులు మరియు ఇనులేటింగ్ పనులకు కావలసిన "ఇనల్‌వూల్" మున్నగు వాటికి కూడా డిస్ట్రిబ్యూటర్లుగా వున్నారు.

[Bazar]

రేపు 2-30 నుండి గొప్ప విడుదల!

వివాహ మహోత్సవమునకు దయచేయండి!

డి. వి. ఎస్. వారి

పెండ్లి పిలుపు

(తెలుగు)

(మ్యారేజ్ ఇన్‌విటేషన్)

కుటుంబములకు చక్కని సందేశమిచ్చు అసమాన కథావస్తువు.

దర్శకత్వం: ఎ శేషగిరిరావు — సంగీతం: ప్రసాదరావు.

లిరిక్స్ - శ్రీశ్రీ, ఆరుద్ర.

—తారాగణం:—

ఎస్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, కన్నాంబ, పి. ఎస్. ఆర్, సూర్యకాంతం, హేమలత, నాగయ్య, పేకేటి.

అశోక్ హైదరాబాద్ — చిత్ర నికింద్రాబాద్ — లక్ష్మి వరంగల్

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

విశాల కెండక ముందుగా సీట్లు బుక్ చేసుకోండి!

(Nima) — పూర్ణా రిలీజ్

dited [illegible] Printed by N. Narotham Reddy
[illegible] A. [illegible] Konda Publication Ltd
Golkonda Printing Press Hyderabad (A. P.)